TEL: T/TG/ 2024/0814

# మన వెలుగు

ప్రతి వార్త ప్రజల వైపు తెలుగు దినపత్రిక

MANA VELUGU TELUGU DAILY

## విలేఖరులు కావలెను...

మన వెలుగు తెలుగు దినపత్రికకు
ఆంధ్రప్రదేశ్, తెలంగాణ లోని అన్ని జిల్లాల వారిగా స్టాఫ్ రిపోర్టర్లు
మరియు నియోజకవర్గ,మండలవారిగా విలేఖరులు కావలెను.
తెలుగు భాష మీద కనీస అవగాహన కలిగివుండి, వార్తలు
రాయగలిగిన వారికి ప్రాధాన్యత ఇవ్వబడును..
మరిన్ని వివరాలకు సంప్రదించండి...

నెట్ వర్క్ ఇంచార్జి సెల్ : 9533397954

పబ్లిషర్: హైదరాబాద్ | సంపుటి : 01 | సంచిక : 110 | శుక్రవారం13-12-2024 | పేజీలు : 5 | వెల :4/-

## రైతుకు బేడీలు - రేవంత్ రెడ్డి ఆగ్రహం



- లగ్గచర్ల రైతు ఘటనపై సీఎం ఆరా
- రైతులకు బేడీలు వేయడం ఏమిటని పోలీస్ అధికారులను నిలదీత
- వెంటనే బాధ్యులపై చర్యలు తీసుకోవాలని ఆదేశం
- సమగ్ర నివేదిక అందజేయాలని డిజిపి సూచన

2లో

## ఛత్తీస్ గఢ్‌లో మరోసారి కాల్పుల మోత... 12 మంది మావోయిస్టుల మృతి



- అబూజ్ మడ్ అటవీప్రాంతంలో భారీ ఎన్ కౌంటర్
- భద్రతా బలగాలకు ఎదురుపడిన నక్సల్స్
- మావోయిస్టులకు మరోసారి తీవ్ర నష్టం కొనసాగుతున్న యాంటీ నక్సల్ ఆపరేషన్

2లో

## ఆరు నెలలు పూర్తి చేసుకున్న కూటమి ప్రభుత్వం... పబ్లిసిటీ కంటే రియాలిటీకే ప్రాధాన్యమన్న లోకేశ్



2లో

- ఏపీలో జూన్ 12న కొలువుదీరిన కూటమి ప్రభుత్వం
- ఆరు నెలలు పూర్తి చేసుకున్న సందర్భంగా మంత్రి లోకేశ్ స్పందన
- రాష్ట్ర పునర్ నిర్మాణమే లక్ష్యంగా పనిచేస్తున్నామని వెల్లడి

# జమిలి ఎన్నికల బిల్లుకు కేంద్ర కేబినెట్ ఆమోదం..

- మోదీ అధ్యక్షతన జరిగిన కేంద్ర కేబినెట్ సమావేశం
- జమిలికి ఆమోదముద్ర వేసిన కేబినెట్
- ఈ పార్లమెంటు సమావేశాల్లోనే బిల్లు ప్రవేశపెట్టే అవకాశం



**న్యూఢిల్లీ :** జమిలి ఎన్నికల బిల్లుకు కేంద్ర కేబినెట్ ఆమోదం ముద్ర వేసింది.. ఈ మేరకు గురువారం మోదీ నేతృత్వంలో జరిగిన కేబినెట్ భేటీలో గ్రీన్ సిగ్నల్ ఇచ్చింది. దీనిపై పార్లమెంట్ ముందుకు చర్చకు రానుంది. దేశంలో వేరువేరుగా ఎన్నికల నిర్వహణ.. దేశ ప్రగతికి ఆటంకంగా పరిణమిస్తోందంటూ కేంద్రంలోని బీజేపీ మొదటి నుంచి వాదిస్తోంది. కాగా, రాబోయే సాధారణ ఎన్నికలు.. జమిలిగానే జరపాలని ప్రధాని నరేంద్ర మోదీ కృత నిశ్చయంతో ఉన్నారు. అందుకోసం వ్యూహాత్మంగా అడుగులు వేస్తున్నారు. కానీ, పార్లమెంటులో రాజ్యాంగ సవరణలకు కూటమికి అవసరమైన సంఖ్యా బలం లేదు. అయినా ఈ బిల్లు ఆమోదించుకునేందుకు ముందుకెళ్లాలని మోదీ భావిస్తున్నారు. ముందుగా పార్లమెంట్‌లో బిల్లును ప్రవేశపెడతారు.

**కోవింద్ కమిటి సిపార్సులకు అనుగుణంగా..**
జమిలి ఎన్నికలపై గతంలోనే కోవింద్ కమిటి 18,626 పేజీల ఈ నివేదికను రాష్ట్రపతి ద్రౌపది ముర్ముకు సమర్పించింది. 2023, సెప్టెంబర్ 2 ఈ నివేదిక రూపకల్పనకు శ్రీకారం చుట్టారు. పలువురు నిపుణుల సారధ్యంలో 191రోజుల కసరత్తు అనంతరం ఈ నివేదికను పూర్తిచేశారు.

తొలి దశలో లోక్‌సభ, అసెంబ్లీ ఎన్నికలు ఒకేసారి నిర్వహించాలని, తరువాతి 100 రోజుల్లో రెండో దశలో స్థానిక సంస్థల ఎన్నికలు నిర్వహించాలని కోవింద్ కమిటీ ఈ నివేదికలో సిఫారసు చేసింది. కోవింద్ కమిటీ తన నివేదికలో ఏకకాలంలో ఓటు వేయడం దేశప్రజల ఆకాంక్షలను సాకారం చేయడంలో సహాయ పడుతుందని పేర్కొంది. ఒకేసారి ఐక్యంగా ఓటు వేయడం అనేది అభివృద్ధి ప్రక్రియను, సామాజిక ఐక్యతను ప్రోత్సహిస్తుందని.. ప్రజాస్వామ్య పునాదిని మరింత బలోపేతం చేస్తుందని తెలిపింది. ఏకకాలంలో ఓటింగ్ జరగడం వల్ల పారదర్శకత, సౌలభ్యం, ఓటరు విశ్వాసం గణనీయంగా పెరుగుతుందని కోవింద్ కమిటీ భావించింది. ఏకకాలంలో ఎన్నికలు నిర్వహించడానికి అవసరమైన పరికరాలు, సిబ్బంది, భద్రతా దళాల ముందస్తు ప్రణాళికను ఈ కమిటీ సిఫారసు చేసింది. తొలిసారిగా అన్ని రాష్ట్రాల అసెంబ్లీల పదవీకాలం వచ్చే లోక్‌సభ ఎన్నికల వరకు ఉండవచ్చని నివేదిక పేర్కొంది. హంగ్ హౌస్ లేదా అవిశ్వాస తీర్మానం జరిగితే, మిగిలిన ఐదేళ్ల కాలానికి తాజా ఎన్నికలు నిర్వహించవచ్చని కోవింద్ కమిటీ పేర్కొంది. దేశంలో జమిలీ ఎన్నికలకు కేంద్ర కేబినెట్ ఆమోదం లభించింది. 'వన్ నేషన్ వన్ ఎలక్షన్' బిల్లు త్వరలోనే పార్లమెంట్ ముందుకు రానుంది. గతంలో బమిలి ఎన్నికలకు సంబంధించి కోవింద్ కమిటీ సిఫార్సు చేసిన విషయం తెలిసిందే.జమిలి ఎన్నికలకు కేంద్ర కేబినెట్ ఆమోదం లభించింది. ఈ మేరకు పార్లమెంట్‌లో వన్ నేషన్ వన్ ఎలక్షన్ బిల్లు పెట్టేందుకు కేంద్రం సిద్దమైంది. గతంలోనే జమిలి ఎన్నికలకు సంబంధించి కోవింద్ కమిటీ సిఫార్సులకు కేబినెట్ ఆమోద్రముద్ర వేసిన

మిగతా 2లో

# పారిశ్రామికవేత్తలకు మనో ధైర్యం కల్పించండి..

**కొత్త పరిశ్రమల స్థాపనకు కృషి చేయండి : చంద్రబాబు**

- ఉద్యోగాల కల్పన చాలా ప్రధానమైన అంశం
- రైతులను భాగస్వాములను చేయండి.
- అంతిమ లబ్దిదారులుగా వారుండేలా ప్రోత్సహించాలి
- పరిశ్రమలకు అనుమతులిచ్చే విషయంలో అలసత్వం తగదు.
- ఇప్పుడు ఆ పరిస్థితి పోగొట్టి మళ్లీ అనుకూల వాతావరణం కల్పించాలి.
- కలెక్టర్లకు ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ఆదేశం




2

## మహిళలందరికీ ప్రతి నెలా రూ.2,100 ఇస్తాం : కేజ్రీవాల్

2





## తిరుమలలో భారీ వర్షం..

- తిరుమల, తిరుపతిలో దంచికొడుతున్న భారీ వర్షం.. భక్తుల ఇక్కట్లు!
- ఎడతెరిపి లేకుండా కురుస్తున్న భారీ వర్షం
- భారీ వర్షంతో తిరుపతి వీధులు జలమయం
- పాపవినాశనం, శ్రీవారి పాదాలకు వెళ్లే మార్గాలు తాత్కాలికంగా మూసివేత వర్షపు నీటితో నిండిపోయిన పాపవినాశనం, గోగర్భం

2లో



## మాజీ సీఎం జగన్‌కు షాక్.. ఆ భూములు వెనక్కి తీసుకుంటూ ప్రభుత్వం ఉత్తర్వులు!

- సరస్వతి పవర్ అసైన్డ్ భూములను వెనక్కి తీసుకుంటూ సర్కార్ నిర్ణయం
- మాచవరం మండలంలోని 17.69 ఎకరాల భూములను వెనక్కి తీసుకుంటున్నట్లు ఉత్తర్వులు
- డిప్యూటీ సీఎం ఆదేశాలతో మాచవరానికి చెందిన సరస్వతి పవర్ అసైన్డ్ భూముల పరిశీలన
- రెవన్యూ అధికారుల నివేదిక అనంతరం కూటమి ప్రభుత్వం తాజా నిర్ణయం

**అమరావతి:** ఏపీ మాజీ సీఎం, వైసీపీ అధినేత వైఎస్ జగన్‌కు కూటమి ప్రభుత్వం బిగ్ షాక్ ఇచ్చింది. సరస్వతి పవర్ అసైన్డ్ భూములను వెనక్కి తీసుకుంటూ ప్రభుత్వం తాజాగా నిర్ణయం తీసుకుంది. మాచవరం మండలంలోని 17.69 ఎకరాల భూములను వెనక్కి తీసుకుంటున్నట్లు ఉత్తర్వులు జారీ చేసింది.

**అసలేం జరిగిందంటే..** ఇటీవల వైఎస్ జగన్, ఆయన సోదరి షర్మిల, తల్లి

మిగతా 2లో



## వైసీపీకి అవంతి శ్రీనివాస్ రాజీనామా..

- తప్పు తెలుసుకోవాలంటూ జగన్‌కు సూచన!
- జగన్‌కు రాజీనామా లేఖను పంపిన అవంతి శ్రీనివాస్
- ప్రజలు ఇచ్చిన తీర్పును గౌరవించాలని జగన్‌కు హితవు
- వైసీపీలో కార్యకర్తలు నలిగిపోయారని ఆవేదన

2లో

## రైతులపై థర్డ్ డిగ్రీ ప్రయోగం - కెటిఆర్



2

## ప్రభుత్వ పాలన పట్ల 100 శాతం ప్రజలు సంతోషంగా ఉంటారనుకోవడం లేదు : భట్టి విక్రమార్క

2



# జమిలి ఎన్నికల బిల్లుకు కేంద్ర కేబినెట్ ఆమోదం..

విషయం తెలిసిందే. ప్రస్తుతం కొనసాగుతున్న పార్లమెంట్ శీతాకాల సమావేశాల్లోనే జమిలి ఎన్నికల బిల్లు ప్రవేశపెట్టే అవకాశం ఉంది. జమిలి దిశగా కేంద్రం తీవ్రంగా కసరత్తు చేస్తున్న విషయం తెలిసిందే. కేంద్ర ప్రభుత్వం జమిలికే మొగ్గు చూపుతుండడంతో దీనికోసం ఉన్న అడ్డంకులన్నీ తొలగించుకునేందుకు రెడీ అవుతోంది. పార్లమెంట్ %శీ% పంచాయితీ ఎన్నికలు అన్నీ ఒకేసారి నిర్వహించేందుకు సమాయత్తం చేస్తోంది. మొత్తం రెండు దశల్లో ఈ ఎన్నికలు జరగనున్నాయి. తొలి దశలో పార్లమెంటు, అసెంబ్లీ ఎన్నికలు.. అవిపూర్తైన వందరోజుల్లోపు స్థానిక సంస్థలకు ఎన్నికలు జరుగుతాయి. దీనికోసం దేశవ్యాప్తంగా ఒకే ఓటరు జాబితాను ఉపయోగించబోతున్నారు.

జమిలి ఎన్నికలు.. అంటే.. వన్‌నేషన్, వన్ ఎలక్షన్. దేశానికి ఒక్కసారే ఎన్నికలు.. మిగిలిన ఐదేళ్లు పరిపాలనపై దృష్టిపెట్టాలన్న దృక్పథంతో జమిలిని తెరపైకి తీసుకొచ్చారు. 1952లో తొలి సాధారణ ఎన్నికల నుంచి 1967 వరకు లోక్‌సభకు, రాష్ట్రాల అసెంబ్లీలకు చాలావరకు ఒకేసారి ఎన్నికలు జరిగాయి. అయితే తర్వాతి కాలంలో సుస్థిర ప్రభుత్వాలు ఏర్పడకపోవడం, గడువుకు ముందే పలు రాష్ట్రాల శాసనసభలను బర్తరఫ్ చేయడం వంటి కారణాలతో జమిలి ఎన్నికలు పట్టాలు తప్పాయి. దీంతో లోక్‌సభ, అసెంబ్లీలకు వేర్వేరుగా ఎన్నికలు జరపడం మొదలైంది. జమిలి ఎన్నికలు జరగాలంటే దాదాపు 18 రాజ్యాంగ సవరణలు, ప్రజా ప్రాతినిధ్య చట్టంలో మార్పులు చేయాల్సిన అవసరం ఉన్నదని కోవింద్ కమిటీ చెప్పింది. ముఖ్యంగా రాజ్యాంగంలోని ఆర్టికల్ 356, ఆర్టికల్ 324, ఆర్టికల్ 83(2), ఆర్టికల్ 172(1), ఆర్టికల్ 83కు సంబంధించి పలు సవరణలు అవసరమని రాజకీయ విశ్లేషకులు అభిప్రాయపడుతున్నారు.

జమిలి ఎన్నికలకు సంబంధించి రాజ్యాంగ సవరణలతో కూడిన బిల్లును పార్లమెంట్ ఉభయ సభలు కనీసం 67 శాతం సానుకూల ఓట్లతో ఆమోదించాల్సి ఉంటుంది. అంతేకాకుండా.. ఎన్నికల అంశం ఉమ్మడి జాబితాలో ఉన్న నేపథ్యంలో ఈ బిల్లుకు దేశంలోని కనీసం సగం రాష్ట్రాల అసెంబ్లీలు ఆమోద ముద్రవేయాలి. అంటే 543 స్థానాలున్న లోక్‌సభలో కనీసం 67 శాతం అంటే.. 362 ఎంపీలు ఈ బిల్లుకు అనుకూలంగా ఓటువేయాలి. దీంతోపాటు రాజ్యసభలో 245 సీట్లలో 67 శాతం అంటే 164 మంది సభ్యులు ఈ బిల్లును సమర్థించాలి. దీనికి తోడు కనీసం 14 రాష్ట్రాల అసెంబ్లీలు బిల్లును ఆమోదించాల్సిన అవసరం ఉన్నది.

జమిలి ఎన్నికలు నిర్వహించాలంటే లాజిస్టిక్స్ సమస్య అడ్డంకిగా మారుతున్నట్టు విశ్లేషకులు చెబుతున్నారు. ఈవీఎం యంత్రాలతో పాటు వందశాతం వీవీప్యాట్స్ అందుబాటులో ఉంచడం అనేది పెద్ద సమస్యని అంటున్నారు. ఎన్నికల సామగ్రిని భద్రపరుచడానికి తగినన్ని గోడౌన్ల కూడా సమస్యగా మారింది. 15 ఏండ్లకోసారి ఈవీఎంలను మార్చాల్సి ఉంది. ఈవీఎంలలో 40% వరకు డెడ్‌లైన్ దాటినవేనని నిపుణులు చెబుతున్నారు. 2009 లోక్‌సభ ఎన్నికలకు వెయ్యి 115 కోట్లు, 2014లో 3వేల 870 కోట్లు ఖర్చు అయితే.. 2019లో ఈ ఖర్చు పది వేల కోట్ల రూపాయలకు పెరిగినట్లు అంచనా. ఇక శాసనసభ ఎన్నికల నిర్వహణను కూడా పరిగణనలోకి తీసుకుంటే ఒక్కొక్క రాష్ట్రానికి రూ. 250 కోట్లు ఖర్చవుతుందనుకుంటే, మొత్తం 28 రాష్ట్రాల అసెంబ్లీలకు, లోక్‌సభ ఎన్నికలకు, స్థానిక సంస్థల ఎన్నికలకు కలిపి అయ్యే ఖర్చు పెద్దమొత్తంలో ఉండబోతోంది.

జమిలి వల్ల లాభాలు చూస్తే.. తరచూ వచ్చే ఎన్నికల కోడ్ వంటి అడ్డంకులు తప్పడం వల్ల అభివృద్ధి కార్యక్రమాలపై ప్రభుత్వాలు దృష్టిసారించవచ్చు. ఎన్నికల వ్యయం, సిబ్బంది వినియోగం, నిర్వహణ భారం తగ్గుతుంది. ఓటింగ్ శాతం పెరుగుతుంది. ఒకేసారి ఎన్నికల నిర్వహణతో ఓటు వేయడానికి ప్రజలు తరుచూ వేరే ప్రాంతాలకు వెళ్లాల్సిన అవసరం ఉండదు. ఉత్పాదకత పెరుగుతుంది. నష్టాలు కూడా ఉన్నాయి.

భారత్ వంటి అత్యధిక జనాభా కలిగిన దేశంలో ఒకేసారి ఎన్నికలు కష్టం. పారదర్శకతపై అనుమానాలు కలుగొచ్చు. జమిలిపై రాజ్యాంగంలో ప్రస్తావన లేదు కాబట్టి, ఇప్పటికైతే ఇది రాజ్యాంగ విరుద్ధం. గడువులోపే ప్రభుత్వాలు పడిపోతే జమిలి లక్ష్యమే దెబ్బతింటుంది. అవిశ్వాసం ఎదుర్కొనే ప్రభుత్వాల విషయంలోనూ ఇది జరుగొచ్చు. జమిలితో జాతీయ పార్టీలకు మేలు జరుగొచ్చు. జాతీయ అంశాల ఆధారంగా అసెంబ్లీకి కూడా ప్రజలు ఓటేస్తే, ప్రాంతీయ పార్టీలు ఎన్నికల్లో దెబ్బతినే ప్రమాదం ఉంది. జమిలి నిర్వహణకు భారీగా సిబ్బంది, ఈవీఎంలు, వీవీప్యాట్లు అవసరం.

# పారిశ్రామికవేత్తలకు మనో ధైర్యం కల్పించండి..

**అమరావతి:** ప్రతి జిల్లాలో ఎన్ని ఉద్యోగాలు కల్పించామనేది ప్రాతిపదికగా జిల్లా కలెక్టర్లు పనిచేయాలని ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు కలెక్టర్లకు స్పష్టమైన ఆదేశాలిచ్చారు. కలెక్టర్ల సదస్సులో భాగంగా రెండో రోజు పరిశ్రమల శాఖ కార్యదర్శి యువరాజ్ ఆ శాఖ ప్రగతిపై ప్రజెంటేషన్ ఇచ్చారు.

దీనిపై సీఎం మాట్లాడుతూ.. 20 లక్షల ఉద్యోగాల కల్పన ప్రభుత్వ లక్ష్యమని, ప్రతి జిల్లాలోనూ ఎన్ని పెట్టుబడులు వస్తున్నాయి? వచ్చిన పెట్టుబడుల ద్వారా ఎన్ని ఉద్యోగాలు కల్పించామనే అంశాలపై దృష్టిపెట్టాలన్నారు. ప్రతి జిల్లా కలెక్టరు రాబోయే కలెక్టర్ల సదస్సుకు దీనిపైన స్పష్టమైన వివరాలతో రావాలని సూచించారు. పెట్టుబడులకు సంబంధించి జిల్లాలో నిర్వహించాల్సిన సమావేశాల పట్ల కలెక్టర్లు శ్రద్దకబరచకపోవడంపై సీఎం అసంతృప్తి వ్యక్తం చేశారు. చిత్తూరు, అల్లూరి సీతారామరాజు జిల్లాలు అసలు ఒక్క సమావేశం నిర్వహించకపోవడం సరికాదన్నారు. స్పీడ్ ఆఫ్ బిజినెస్ పనులు వేగవంతంగా చేయాలన్నారు.

**రైతులను భాగస్వాములను చేయండి...**

జిల్లాల్లో పరిశ్రమలు నెలకొల్పడంలో, భూసేకరణలో రైతులను భాగస్వాములను చేయాలని ముఖ్యమంత్రి సూచించారు. రైతులందరరూ కలిసి తమ భూములను ఒక ఇండస్ట్రియల్ పార్కుగా వారే అభివృద్ధి చేసుకుంటామని ముందుకొస్తే వారికి ప్రోత్సాహమివ్వాలని, రైతుల నుంచి పరిశ్రమల కొరకు భూములు సేకరించాల్సి వచ్చినప్పుడు వారిని భాగస్వాములను చేసి అంతిమంగా భూములిచ్చిన రైతులు ఎక్కువ లబ్ది పొందేలా కలెక్టర్లు వ్యవహరించాలన్నారు. దీనికి అమరావతి రాజధానికి చేపట్టిన భూ సేకరణను ఆదర్శంగా తీసుకోవాలన్నారు.

**అనుమతుల జాప్యం తగదు...**

పరిశ్రమలకు అనుమతులు మంజూరు చేయడంలో అధికారులు, జిల్లా కలెక్టర్లు ఎంతమాత్రం జాప్యం ప్రదర్శించకూడదన్నారు. జాప్యం జరిగితే ఒక్కోసారి మనవద్ద పెట్టుబడి పెట్టడానికి వచ్చిన పరిశ్రమలు వెళ్లిపోయే ప్రమాదముంటుంది. కొన్ని పెద్ద, పెద్ద పరిశ్రమల స్థాపన ప్రతిపాదనలకు అనుమతులు ఆరు నెలలు, సంవత్సరం ఆలస్యమైతే కొన్నిసార్లు ఆ ప్రాజెక్టే సాధ్యం కాకుండా పోయే ప్రమాదముంటుందన్నారు.

**అనుకూల వాతావరణం కల్పించాలి...**

గతంలో రాష్ట్రంలో పెట్టుబడులు పెట్టాలంటే పారిశ్రామివేత్తలు బయపడే పరిస్థితులు నెలకొన్న విషయాన్ని సీఎం ఈ సందర్భంగా గుర్తు చేశారు. పరిశ్రమ పెట్టడానికి వచ్చిన వారిని గత ప్రభుత్వంలో బెదిరించారు. వారిని ఇబ్బందుల పాలు చేశారు. కొంతమంది పరిశ్రమలు పెట్టినవారు భయపడి పొరుగు రాష్ట్రాలకు పారిపోయారు. వారు పోతూ పోతూ మేం ఇక జన్మలో ఏపీలో పెట్టుబడులు పెట్టమని ఆవేదన వ్యక్తం చేస్తూ వెళ్లిన రోజులున్నాయని సీఎం చెప్పారు. ఇప్పుడిప్పుడే పరిస్థితిని గాడిలో పెడుతున్నాం. పెట్టుబడులు పెట్టడానికి ఏపీలో అనుకూల వాతావరణం కల్పిస్తున్నాం. అలాంటి అనుకూల వాతావరణాన్ని పునర్నిమించేందు కు జిల్లా కలెక్టర్లు కీలక పాత్ర పోషించాలన్నారు.

**భూ సేకరణలో కలెక్టర్లదే కీలక పాత్ర: యువరాజ్**

జిల్లాల్లో పరిశ్రమల ఏర్పాటుకు కావాల్సిన భూ సేకరణకు సంబంధించి జిల్లా కలెక్టర్లదే కీలకపాత్ర అని పరిశ్రమల శాఖ కార్యదర్శి యువరాజ్ తెలిపారు.

ప్రతి నియోజకవర్గానికి ఒక ఇండస్ట్రియల్ పార్కు ఏర్పాటు చేయాలనేది ప్రభుత్వ లక్ష్యమని దీనికి అనుగుణంగా జిల్లా కలెక్టర్లు పనిచేయాలని కోరారు. ప్రతి కుటుంబానికో పారిశ్రామికవేత్త అనే నినాదంతో ప్రభుత్వం ముందుకెళుతోందని, దీనిని సాధించడంలో భాగంగా రాష్ట్రంలో ఎంఎస్‌ఎంఈలపై సర్వే చేస్తున్నామని, అది జిల్లాల్లో సవ్యంగా జరిగేలా చూడాలని కోరారు. రాష్ట్రంలో 1.40 కోట్ల కుటుంబాలున్నాయని, అలాగే 34 లక్షల ఎంఎస్‌ఎంఈలు ఉన్నాయన్నారు. దీనిపైన క్షేత్రస్థాయిలో సర్వే సరిగ్గా జరిగేలా కలెక్టర్లు చర్యలు తీసుకోవాలని కోరారు.

**ఐటీ పార్కుల కొరకు భూములు గుర్తించండి...**

రాష్ట్రంలో పెద్ద ఎత్తున ఐటీ పార్కులు ఏర్పాటు చేయడానికి ప్రభుత్వం ప్రయత్నిస్తోందని, దీనికి సంబంధించి భూములు గుర్తించడానికి కలెక్టర్లు పనిచేయాలన్నారు.

విశాఖపట్నంలోని మధురవాడ, కాపులుప్పాడలో 200 ఎకరాల్లో ఐటీ పార్కు ఏర్పాటు చేయనున్నామని, దీనికి సంబంధించిన స్థలాన్ని గుర్తించాలన్నారు. అలాగే మంగళగిరిలో ఐటీ పార్కు ఏర్పాటుకు కావాల్సిన 200 ఎకరాల స్థలం గుర్తించాలన్నారు. కడపలోని కొప్పర్తిలో ఎలక్ట్రానిక్ మ్యాన్యుఫ్యాక్చరింగ్ క్లస్టర్ ఏర్పాటు చేయనున్నామన్నారు. అలాగే తిరుపతిలో కూడా ఎలక్ట్రానిక్ తయారీ క్లస్టర్ కొరకు 500 ఎకరాల స్థలం గుర్తించే అంశంపైనా ఆ జిల్లా కలెక్టరు ప్రయత్నించాలని కోరారు. అలాగే తిరుపతి నగర పరిధిలో ఐటీ పార్కు ఏర్పాటుకు 50 ఎకరాల స్థలం కావాలన్నారు.

## ఛత్తీస్ గఢ్‌లో మరోసారి కాల్పుల మోత.. 12 మంది మావోయిస్టుల మృతి

**ఛత్తీస్‌గడ్ :** అడవిలో ఒక్కసారిగా అలజడి.. దండకారణ్యం దద్దరిల్లుతోంది.. తుపాకుల మోతలతో రక్తమోడుతోంది. పచ్చని అటవీప్రాంతం ఎరుపెక్కుతోంది..ఇలా ఛత్తీస్‌గఢ్ అటవీ ప్రాంతం వరుస ఎన్‌కౌంటర్లతో రక్తసిక్తమవుతోంది. భద్రతా బలగాలు, మావోయిస్టుల మధ్య ఏడాది కాలంగా భీకర పోరు జరుగుతోంది. ఈ భీకరపోరులో భారీ సంఖ్యలో మావోయిస్టులు చనిపోతున్నారు. తాజాగా.. ఛత్తీస్‌గఢ్ అటవీ ప్రాంతం తుపాకుల మోతతో దద్దరిల్లింది. మావోయిస్టులు, భద్రతా బలగాల మధ్య జరిగిన ఎదురుకాల్పుల్లో 12 మంది మావోయిస్టులు మృతి చెందారు.అబూజ్‌మడ్ అటవీ ప్రాంతంలో భద్రతా దళాలు, మావోయిస్టులకు మధ్య గురువారం ఉదయం ఈ భీకర కాల్పులు జరిగాయి. ఈ ఎదురు కాల్పుల్లో 12 మంది మావోయిస్టులు హతమైనట్లు సమాచారం. అబూజ్‌మడ్ అటవీ ప్రాంతంలో కూంబింగ్‌కు వెళ్లిన భద్రతా బలగాలకు మావోయిస్టులు తారసపడటంతో ఎన్‌కౌంటర్ ప్రారంభమైంది.. తెల్లవారుజాము 3 గంటల నుంచి ఎదురుకాల్పులు కొనసాగుతున్నాయని.. డీఆర్‌జీ, ఎస్‌టీఎఫ్, సీఆర్పీఎఫ్ బలగాలు ఇందులో పాల్గొన్నాయని అధికారులు పేర్కొంటున్నారు. యాంటీ నక్సలైట్ ఆపరేషన్‌లో భాగంగా అడవులను భద్రతా బలగాలు జల్లెడ పడుతున్నాయి.. గతనెల లోనూ భారీ సంఖ్యలో మావోయిస్టులు హతమయ్యాయి. ఈ ఏడాదిలో మార్చి నుంచి ఇప్పటివరకు దాదాపు ఏడు భారీ ఎన్‌కౌంటర్లు జరిగాయి. 200 మందికి పైగా మావోయిస్టులు ప్రాణాలు కోల్పోయారు.

**అక్టోబర్ నెలలో భారీ ఎన్‌కౌంటర్..** చత్తీస్ఘడ్‌లోని దంతెవాడ- నారాయణపూర్ సరిహద్దులోని అబూజ్‌మాఢ్ అటవీప్రాంతంలో భారీ ఎన్‌కౌంటర్ జరిగింది. ఏకంగా 38మంది మావోయిస్టులు హతమవడంతో దేశవ్యాప్తంగా సంచలనం సృష్టించింది. దేశంలోనే అతిపెద్ద ఎన్‌కౌంటర్‌గా రికార్డ్‌ల కెక్కింది. ఇటీవల జరిగిన ములుగు ఎన్‌కౌంటర్‌లో ఏడుగురు మావోయిస్టులు హతమయ్యారు.. ఇలా వరుస ఎన్‌కౌంటర్లతో అటవీ ప్రాంతాల్లో హైటెన్షన్ నెలకొంది..

## ఆరు నెలలు పూర్తి చేసుకున్న కూటమి ప్రభుత్వం... పబ్లిసిటీ కంటే రియాలిటీకే ప్రాధాన్యమన్న లోకేశ్

**అమరావతి:** ఏపీలో జూన్ 12న కూటమి ప్రభుత్వం కొలువుదీరిన సంగతి తెలిసిందే. కూటమి అధికారంలోకి వచ్చి ఆర్నెల్లయిన సందర్భంగా రాష్ట్ర విద్యా, ఐటీ, ఎలక్ట్రానిక్స్ శాఖల మంత్రి నారా లోకేశ్ స్పందించారు. ఓ ప్రకటన విడుదల చేశారు. "రాష్ట్ర ప్రజల ఆశీస్సులతో ప్రజా ప్రభుత్వం ఏర్పడి ఆరు నెలలు అయ్యింది. గత ఐదేళ్లలో ధ్వంసమైన రాష్ట్రం, అస్తవ్యస్తమైన వ్యవస్థలు, అప్పులు వారసత్వంగా వచ్చాయి. అయితే... సంక్షోభాలను అవకాశాలుగా తీసుకొని సంక్షేమంగా మలిచే చంద్రబాబు గారి నాయకత్వంలోని కూటమి ప్రభుత్వం ఏర్పడినప్పటి నుంచి రాష్ట్ర పునర్నిర్మాణం లక్ష్యంగా పనిచేస్తోంది. పిచ్చిపిచ్చి రంగులు ఉండవు... మా బొమ్మలు కనిపించవు... పబ్లిసిటీ కంటే రియాలిటీకే మా ప్రాధాన్యం. 'రాష్ట్రమే ఫస్ట్... ప్రజలే ఫైనల్' అనే నినాదం కూటమి ప్రభుత్వ విధానంగా అమలు చేస్తూ ప్రజలు మాపై ఉంచిన నమ్మకాన్ని నిలబెట్టుకున్నాం. అందరి సహకారంతో స్వర్ణాంధ్ర-2047 విజన్‌తో ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాన్ని ప్రగతి పథంలో పయనింపజేస్తాం" అని నారా లోకేశ్ స్పష్టం చేశారు.

## మాజీ సీఎం జగన్‌కు షాక్.. ఆ భూములు వెనక్కి తీసుకుంటూ ప్రభుత్వం ఉత్తర్వులు!

విజయమ్మ ఆస్తుల వివాదం కోర్టుకు చేరింది. దాంతో డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్ ఆదేశాల మేరకు అధికారులు జగన్ తాలూకు మాచవరానికి చెందిన సరస్వతి పవర్ అసైన్డ్ భూములను పరిశీలించారు. ఈ సంస్థకు చెందిన భూములపై ఆరా తీయాల్సిందిగా అధికారులను పవన్ ఆదేశించారు. ఆయన ఆదేశాల మేరకు అధికారులు ఆర్ఎస్ఆర్, ఎఫ్ఎంబీ రికార్డులను అధికారులు చెక్ చేశారు. మాచవరం ఎంఆర్ఓ క్షమారాణి, వీఆర్ఓ అఖిల్, ఆర్ఐ కోటేశ్వరరావు, సర్వేయర్ సాల్మన్ రాజు, దాచేపల్లి అటవీశాఖ డిప్యూటీ రేంజ్ అధికారి కే విజయలక్ష్మీ, బీట్ ఆఫీసర్లు వెంకటేశ్వర్లు, మనోజ్.. సరస్వతి సిమెంట్, పవర్ భూములను క్షుణ్ణంగా పరిశీలించి ప్రభుత్వానికి నివేదిక అందజేశారు. ఆ నివేదిక ఆధారంగా మాచవరం మండలంలోని 17.69 ఎకరాల భూములను వెనక్కి తీసుకుంటున్నట్లు సర్కార్ ఉత్తర్వులు జారీ చేసింది.

## రైతుకు బేడీలు - రేవంత్ రెడ్డి ఆగ్రహం

**హైదరాబాద్:** లగచర్ల దాడి కేసులో నిందితుడైన రైతు ఈర్యా నాయక్ కు పోలీసులు బేడీలు వేయడం పట్ల ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఆగ్రహం వ్యక్తం చేశారు.. గుండెపోటుతో వచ్చిన రైతును బేడీలతో హాస్పటల్ తీసుకెళ్లడం ఏమిటని పోలీసు ఉన్నతాధికారులను ప్రశ్నించారు..

ఢిల్లీ పర్యటనలో ఉన్నరేవంత్ సంఘటన గురించి తెలిసిన వెంటనే నేరుగా ఫోన్ లో డిజిపితో మాట్లాడారు.. ఇలా ఎందుకు ప్రవర్తించారంటూ ఫైర్ అయ్యారు. సంబంధిత సిబ్బందిపై శాఖపరమైన చర్యలు తీసుకోవాలని ఆదేశించారు.. అలాగే ఈ ఘటనపై సమగ్ర నివేదిక ఇవ్వాలని డిజిపిని కోరారు.. గుండె సంబంధిత వ్యాధితో బాధపడుతున్న రైతుకు మెరుగైన వైద్యం అందించాలని కోరారు.

## తిరుమలలో భారీ వర్షం..

**తిరుమల :** తిరుమలలో భారీ వర్షం కురుస్తోంది. బంగాళఖాతం లో అల్పపీడనం ప్రభావంతో ఏపీలోని పలు ప్రాంతాల్లో వర్షాలు పడుతున్నాయి. తిరుమల కొండపై బుధవారం ఉదయం నుంచి వర్షం పడుతుండటంతో భక్తులు ఇబ్బందులు పడుతున్నారు. వర్షం కారణంగా చలితీవ్రత కూడా పెరిగింది. దీంతో అధికారులు తిరుమలకు వచ్చే భక్తులను అప్రమత్తం చేస్తున్నారు. ఘాట్ రోడ్డులలో వాహనదారులు జాగ్రత్తగా ప్రయాణించాలని తెలిపారు. కొండచరియలు విరిగేపడే ప్రమాదం ఉండడంతో అప్రమత్తంగా ఉండాలని సిబ్బందికి సూచించారు. పాపవినాశనం, శ్రీవారి పాదాలకు వెళ్లే మార్గాలను తాత్కాలికంగా మూసివేశారు. ఎడతెరిపి లేకుండా కురుస్తున్న వర్షంతో గోగర్భం, పాపవినాశనం జలాశయం పూర్తిగా నిండటంతో అధికారులు నీటికి దిగువకు వదులుతున్నారు.

మరోవైపు, తిరుపతిలో విద్యాసంస్థలకు సెలవు ప్రకటించారు. ఇక, తమిళనాడులోనూ కుండపోత వర్షాలు కురుస్తున్నాయి. మరో రెండు రోజులపాటు వర్షాలు కురిసే అవకాశం ఉందని భారత వాతావరణ శాఖ వెల్లడించింది.

## మహిళలందరికీ ప్రతి నెలా రూ.2,100 ఇస్తాం: కేజ్రీవాల్

**న్యూఢిల్లీ:** ఢిల్లీలో జరగబోయే అసెంబ్లీ ఎన్నికల నేపథ్యంలో ఆమ్ ఆద్మీ పార్టీ(ఆప్) చీఫ్ అరవింద్ కేజ్రీవాల్ ప్రచారం దూసుకుపోతున్నారు. ఈ క్రమంలో మహిళలకు మాజీ సీఎం శుభవార్త చెప్పారు. తాము మళ్లీ అధికారంలోకి వస్తే మహిళలకు ప్రతి నెలా రూ.2,100 ఆర్థిక సాయం అందిస్తామని కేజ్రీవాల్ ప్రకటించారు. గతంలోనే నెలకు రూ.వెయ్యి ఇవ్వనున్నట్లు చెప్పారు. ఈ ప్రతిపాదనకు మంత్రివర్గం కూడా బుధవారం ఆమోదం తెలిపిందని వెల్లడించారు.

కానీ, ద్రవ్యోల్బణం కారణంగా ఆ మొత్తం చాలదనే విషయాన్ని కొందరు మహిళలు తమ దృష్టికి తీసుకొచ్చారని.. అందుకే నెలకు రూ.2,100 ఆర్థిక సాయం ఇవ్వడానికి దరఖాస్తులు స్వీకరిస్తామని ప్రకటన చేశారు. 18 ఏళ్లు దాటిన మహిళలందరికీ ఈ పథకం వర్తింపజేస్తామని మాజీ సీఎం కేజ్రీవాల్ హామీనిచ్చారు.

## ప్రభుత్వ పాలన పట్ల 100 శాతం ప్రజలు సంతోషంగా ఉంటారనుకోవడం లేదు: భట్టి విక్రమార్క


- ప్రజాస్వామ్యం అంటేనే కొంత వ్యతిరేకత ఉంటుందన్న భట్టి విక్రమార్క
- 50 శాతానికి పైగా ప్రజలు పాలన పట్ల సంతృప్తికరంగా ఉన్నారన్న డిప్యూటీ సీఎం
- కేబినెట్ విస్తరణపై అధిష్ఠానం నిర్ణయం తీసుకుంటుందని వెల్లడి

**హైదరాబాద్:** ప్రభుత్వ పాలన పట్ల 100 శాతం ప్రజలు సంతోషంగా ఉంటారని తాను భావించడం లేదని తెలంగాణ ఉపముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క అన్నారు. ప్రజాపాలన పట్ల ఎక్కువమంది ప్రజలు మాత్రం సంతోషంగా ఉంటారని భావిస్తున్నట్లు తెలిపారు. ప్రజాస్వామ్యం అంటేనే ఎంతో కొంత వ్యతిరేకత ఉంటుందన్నారు. తమ ఏడాది పాలనపై రాష్ట్రంలోని 50 శాతానికి పైగా ప్రజలు సంతృప్తిగా ఉన్నారని పేర్కొన్నారు.ఢిల్లీలో ఆయన మీడియాతో మాట్లాడుతూ... ఆక్రమణలను ఆపేందుకే హైడ్రా అన్నారు. హైడ్రాకు పేద, ధనిక అనే తేడా ఉండదన్నారు. తెలంగాణ తల్లి గతంలో అధికారికంగా లేదన్నారు.

మంత్రివర్గ విస్తరణపై తెలంగాణ ఉపముఖ్యమంత్రి మల్లు భట్టివిక్రమార్క కీలక వ్యాఖ్యలు చేశారు. కేబినెట్ విస్తరణపై పార్టీ అధిష్ఠానం నిర్ణయం తీసుకుంటుందన్నారు.

## హైడ్రాకు తలనొప్పిగా చెరువుల సర్వే

- ఫిర్యాదులపై స్పందించేందుకు సర్వేలే కీలకం
- హద్దులు తేలకుండా చర్యలు కష్టమంటున్న అధికారులు
- హడావుడి సర్వేలు వద్దంటున్న ఇతర శాఖలు




**హైదరాబాద్ :** హైడ్రాకు చెరువుల సర్వే కొత్త తలనొప్పి తెచ్చిపెడుతున్నది. హైదరాబాద్ చుట్టుపక్కల చెరువుల ఆక్రమణలపై హైడ్రా కార్యాలయానికి ఫిర్యాదులు వస్తున్న నేపథ్యంలో వాటిపై కమిషనర్ రంగనాథ్ దృష్టిపెట్టారు. చెరువుల వద్ద ఎవరెవరు ఆక్రమణలకు పాల్పడ్డారన్న విషయంపై క్షేత్రస్థాయిలో అధికారులతో విచారణ చేపట్టారు. స్థానికులు ఇచ్చిన ఫిర్యాదును పరిగణనలోకి తీసుకుంటూనే హైడ్రా బృందం చెరువుల వద్ద వాటి హద్దులను అతిక్రమించిన వారిపై చర్యలు తీసుకోవడానికి పూనుకున్నది. ఇదే సమయంలో హైడ్రాకు సర్వే సమస్యలు తలనొప్పిగా మారాయి. ఒకవైపు చెరువుల హద్దులను నిర్ణయించే దిశగా హెచ్‌ఎండీఏ కసరత్తు చేస్తుండగా.. మరోవైపు చెరువుల ఆక్రమణలపై వస్తున్న ఫిర్యాదులను విచారించడానికి సర్వే చేయాల్సి వస్తున్నది. స్థానికంగా ఉన్న ఇరిగేషన్, రెవెన్యూ శాఖల సిబ్బందితో సర్వే చేయించాలని హైడ్రా ప్రయత్నించినప్పటికీ చాలా చోట్ల వారి నుంచి కొంత వ్యతిరేకతే వ్యక్తమవుతున్నది. ముఖ్యంగా ఫిర్యాదులొచ్చిన చెరువుల వద్ద ఇప్పటికే హెచ్‌ఎండీఏ సర్వే కొనసాగుతున్నదని, హద్దులు నిర్ణయించకముందే ఫిర్యాదులపై నిర్ణయం తీసుకోలేమని వారు చెబుతున్నట్లు సమాచారం. ఇటీవల హైడ్రా క్షేత్రస్థాయిలో చెరువుల ఫిర్యాదులపై విచారణకు వెళ్లినప్పుడు ఇదే పరిస్థితి ఎదురైందని తెలిసింది. గ్రామమ్యాప్‌ల ద్వారా చెరువుల హద్దులు నిర్ణయించాలనుకున్నా.. ప్రస్తుతం ఉన్న చెరువు వైశాల్యం, గతంలో మ్యాప్‌లలో చూపిస్తున్న ఏరియాలలో తేడా ఉండడంతో హైడ్రా అధికారులకు ఏం చేయాలో పాలుపోవడం లేదు. చెరువులకు సంబంధించి నోటిఫికేషన్స్ వస్తున్నాయని, వాటి ద్వారా హద్దుల ఎంపిక పూర్తయితే తాము ఏదైనా నిర్ణయం తీసుకోవచ్చని హైడ్రా అధికారి ఒకరు చెప్పారు.

పెద్దఅంబర్‌పేట పరిధిలోని కుంట్లూరు పెద్ద చెరువు వద్ద హైడ్రా కమిషనర్ రంగనాథ్ పర్యటనలో సర్వేపై చర్చ జరిగింది. ముందురోజు హైడ్రా బృందం ప్రైవేట్ సర్వేయర్‌తో ఎలా సర్వే చేయిస్తారంటూ స్థానికంగా కబ్జాలో ఉన్న వాళ్లు ప్రశ్నించడంతో ఉద్రిక్తత చోటు చేసుకుంది. పెద్ద చెరువుకు ప్రిలిమినరీ నోటిఫికేషన్ ఇచ్చామని, త్వరలోనే ఫైనల్ నోటిఫికేషన్ ఇచ్చి హద్దులు నిర్ణయించిన తర్వాత అక్రమ నిర్మాణాల సంగతి చూద్దామని.. అయినప్పటికీ చెరువు మధ్యలో రోడ్డెలా వేస్తారంటూ మున్సిపల్ కమిషనర్‌పై ఆగ్రహం వ్యక్తం చేశారు. థర్డ్ పార్టీ వారు వేశారంటూ చెప్పినప్పుడు వారిపై కేసులు పెట్టాలని, ఒకవేళ వారు చెబుతున్న సర్వే నంబర్‌లో హద్దులు తేలిన తరవాత మిగతా ప్రాంతంలో నిర్మాణాలు చేసుకుంటే తమకు అభ్యంతరం లేదని చెప్పారు. మంగళవారం సర్వే చేసే క్రమంలో ఇరిగేషన్, రెవెన్యూ అధికారులు కూడా హడావిడిగా సర్వే చేయడం కరెక్ట్ కాదని చెప్పారు.

**హడావుడి సర్వేతో సమస్యలే..**

హెచ్‌ఎండీఏ పరిధిలో ఉన్న చెరువుల హద్దుల నిర్ణయం తర్వాతే హైడ్రా ఫిర్యాదులపై ఒక నిర్ణయం తీసుకునేందుకు అవకాశముంటుందని హైడ్రా అధికారి ఒకరు చెప్పారు.

చెరువులకు సంబంధించిన ఫిర్యాదుల్లో ఎక్కువగా హద్దుల ఆక్రమణలే ఉండడంతో వాటిపై హడావిడిగా సర్వే చేస్తే రాబోయే రోజుల్లో తాము ఇబ్బంది పడాల్సి వస్తుందని ఇరిగేషన్, రెవెన్యూ అధికారులు చెబుతున్నారని తెలిసింది. ముఖ్యంగా హద్దుల నిర్ణయంలో అందరి భాగస్వామ్యం అవసరమని, ఆ దిశగా సర్వే జరగకపోతే న్యాయపరమైన చిక్కులు ఎదుర్కొనే అవకాశం ఉంటుందని అధికారులు భయపడుతున్నారు.

ఈ విషయంలో రెవెన్యూ, ఇరిగేషన్ సిబ్బంది తమ పరిధిలో ఉన్న చెరువులకు సంబంధించిన మ్యాప్స్ ఇచ్చినప్పటికీ.. హైడ్రా అధికారులు మాత్రం తమ ఫిర్యాదులపై తాజాగా క్షేత్రస్థాయిలో సర్వే చేయమంటున్నారని ఇరిగేషన్ అధికారులు చెబుతున్నారు.

ఇది ఎలా సాధ్యపడుతుందని, ఫిర్యాదుల ఆధారంగా సర్వేలు చేయడం కష్టమంటున్నారు. చెరువుల హద్దుల లెక్క తేలితే ఆక్రమణల లెక్క తేలుతుందని, అప్పటివరకు తాము ఎలాంటి సర్వేలు చేసినా అవి అయోమయంగా మారుతాయి తప్ప ఏమాత్రం ప్రయోజనం ఉండదని వారు పేర్కొన్నారు..ఈ విషయంలో తాము గతంలో చేసిన సర్వే కు సంబంధించిన మ్యాప్స్ తీసుకొని చెరువు పొజిషన్‌ను గుర్తించి దానిని బట్టి హైడ్రా అడుగేయాలని వారు సూచిస్తున్నారు. ప్రస్తుతం హైడ్రా తమ వద్దకు వస్తున్న ఫిర్యాదులను పరిష్కరించడంలో సర్వేలను ఆధారంగా చేసుకుని ముందుకు పోవాల్సిన అవసరం ఉంది. కానీ అప్పటికప్పుడు సర్వేలకు ఇతర శాఖలు మాత్రం ససేమిరా అంటుండడంతో హైడ్రా బృందానికి ఏం చేయాలో పాలుపోవడం లేదు.

## రైతులపై థర్డ్ డిగ్రీ ప్రయోగం - కెటిఆర్

**హైదరాబాద్ :** లగచర్ల దాడి కేసులో అరెస్టై జైలులో నిందితులుగా ఉన్న రైతులపై పోలీసులు థర్డ్ డిగ్రీ ప్రయోగించారని బిఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కెటిఆర్ ఆరోపించారు.. నిందుతుడైన ఈర్యా నాయక్ కు నేడు గుండె పోటు రావడంతో చికిత్స కోసం హాస్పటల్ కు తరలించారు.. అలాగే ఆ రైతుకు బేడీలు వేసి ఆసుపత్రికి తీసుకురావడం పట్ల కెటిఆర్ ఆగ్రహం వ్యక్తం చేశారు.. ఇదే నా ఇందిరమ్మ పాలన అంటూ ప్రశ్నించారు. తెలంగాణ భవన్ లో ఆయన నేడు మీడియాతో మాట్లాడుతూ, ఇది ఇలా ఉంటే అరెస్ట్ అయిన వ్యక్తికి గుండెపోటు వస్తే కనీసం కుటుంబ సభ్యులకు కూడా చెప్పరాఅంటూ నిలదీశారు. . తనపై ఎలాంటి దాడి జరగలేదని స్వయంగా కలెక్టరేనే చెప్పారని, తమ నిరసనను రైతులు గట్టిగా వినిపించారని కేటీఆర్ తెలిపారు. నెల క్రితం ప్రభుత్వంపై లగచర్ల రైతులు తిరగబడ్డారని గుర్తు చేశారు. రారాజు, చక్రవర్తిలా సీఎం రేవంత్ రెడ్డి వ్యవహరిస్తున్నారని కేటీఆర్ విమర్శించారు.

రాహుల్ గాంధీకి మానవత్వం అనేది ఉంటే రేవంత్ రెడ్డిని మందలించాలని కోరారు%ౌ% ఆయన ఏమో జైపూర్లో విందులు వినోదాలతో హ్యాపీగా ఉన్నారని, ఇక్కడ ఏమో కేవలం తమ భూమిని ప్రభుత్వం డిమాండ్ చేసిన విధంగా తాము ఇవ్వం అని చెప్పిన పాపానికి గిరిజన రైతులు జైలులో చనిపోయే పరిస్థితిలో ఉన్నారని అన్నారు కెటిఆర్. రాహుల్ గాంధీ నీకు హృదయం ఉంటే వెంటనే రేవంత్ రెడ్డికి ఫోన్ చేసి కేసులు వాపస్ తీసుకొని వాళ్లను వదిలిపెట్టమని చెప్పు అని కోరారు.. జైల్లో మగ్గుతున్న రైతులకు తాము వాళ్ళకి ప్రైవేట్ ఆసుపత్రిలో చికిత్స చేయిస్తామని ప్రకటించారు..అలాగే గౌరవ హైకోర్టు ప్రధాన న్యాయమూర్తిని, రాష్ట్ర గవర్నర్ ని, రాహుల్ గాంధీని కోరుతున్నా వెంటనే అరెస్ట్ అయిన వాళ్లను విడుదల చేయండి అని కోరారు.

## వైసీపీకి అవంతి శ్రీనివాస్ రాజీనామా..

**అమరావతి:** వైసీపీ పార్టీకి మరో భారీ షాక్ తగిలింది. ఆ పార్టీకి మాజీ మంత్రి అవంతి శ్రీనివాస్ రాజీనామా చేశారు. రాజీనామా లేఖను పార్టీ అధ్యక్షుడు జగన్, ఉత్తరాంధ్ర వైసీపీ కోఆర్డినేటర్ విజయసాయిరెడ్డికి పంపించారు. ఈ సందర్భంగా మీడియాతో అవంతి మాట్లాడుతూ... పార్టీ అధ్యక్షుడు జగన్ పై విమర్శలు గుప్పించారు.

కొత్త ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన వెంటనే... ప్రభుత్వంపై విమర్శలు గుప్పించడం సరికాదని ఆయన అన్నారు. ప్రభుత్వానికి కనీసం ఒక ఏడాది సమయం ఇవ్వాలని చెప్పారు. ఐదు నెలల సమయం కూడా ఇవ్వకుండానే ధర్నాలు చేయాలంటే ఎలాగని ప్రశ్నించారు. ఎన్నికల్లో ప్రజలు ఇచ్చిన తీర్పును జగన్ గౌరవించాలని అవంతి అన్నారు.

ఐదేళ్లు పాలించాలని కూటమికి ప్రజలు అవకాశం ఇచ్చారని వ్యాఖ్యానించారు. ఎన్నో పథకాలను అమలు చేసి కూడా... ఎన్నికల్లో ఓడిపోయామంటే... తప్పు ఎక్కడ జరిగిందో తెలుసుకోవాలని చెప్పారు. పార్టీ అనేది ప్రజాస్వామ్యబద్ధంగా ఉండాలని అన్నారు. వైసీపీ పాలనలో పార్టీ కార్యకర్తలంతా నలిగిపోయారని చెప్పారు. తాడేపల్లిలో కూర్చొని జగన్ ఆదేశాలు ఇస్తుంటారని... క్షేత్రస్థాయిలో ఇబ్బంది పడేది కార్యకర్తలని ఆవేదన వ్యక్తం చేశారు. వైసీపీలో కార్యకర్తలకు గౌరవం లేదని విమర్శించారు. చిరంజీవిపై ఉన్న అభిమానంతో తాను రాజకీయాల్లోకి వచ్చానని... నిజయతీగా ప్రజలకు సేవ చేశానని తెలిపారు. వ్యక్తిగత కారణాల వల్లే తాను వైసీపీకి రాజీనామా చేస్తున్నానని చెప్పారు. తన కుటుంబానికి సమయం ఇవ్వాలనుకుంటున్నానని, తమ విద్యాసంస్థలను కూడా చూసుకోవాల్సి ఉందని తెలిపారు.

## ఈనెల 14న జరుగే జాతీయ మెగా లోక్ అదాలత్ ను కక్షిదారులు సద్వినియోగం చేసుకోవాలి

**- రాజీమార్గం రాజమార్గం**

**-కొట్టుకుంటే ఒకరే గెలుస్తారు రాజీ పడితే ఇద్దరు గెలుస్తారు**

**- జిల్లా ఎస్పీ జానకి షర్మిల**



**నిర్మల్ ప్రతినిధి ( మన వెలుగు ) డిసెంబర్ 12 :**చాలా కాలంగా కోర్టులో పెండిరగ్‌లో వున్న కేసు పరిష్కారం కోసం జాతీయ లోక్ అదాలత్‌ను సద్వినియోగం చేసుకో వాలని వరంగల్ పోలీస్ కమిషనర్ ప్రజలకు పిలుపుని చ్చారు. డిసెంబర్ 14వ తేదిన అన్ని కోర్టు ప్రాంగణాల్లో జాతీయ లోక్ అదాలత్ నిర్వహించబడును. ఈ లోక్ అదాలత్ ద్వారా చట్టరీత్యా రాజీకి అర్హమైన క్రిమినల్ కేసులతో పాటు రాజీపడదగిన సివిల్ కేసులు, భూ వివాదాలు, వాహన ప్రమాద పరిహార కేసులు, చిట్‌ఫండ్ కేసులు, చెక్‌బౌన్స్‌కేసులు, వైవాహిక కేసులు, తగాదాలు, అన్ని రకాల ట్రాఫిక్ కేసులకు సంబంధించి జాతీయ లోక్ అదాలత్‌నందు ఇరువర్గాల కక్షీదారులు అంగీకారయో గ్యమైన సత్వర పరిష్కారం ఈ లోక్ అదాలత్ ద్వారా పొందవచ్చని. ఇరువర్గాల కక్షిదారులు లోక్ అదాలత్‌ను సద్వినియోగించుకోని సమస్యలను పరిష్కరించుకోవాల ని, రాజీ మార్గం రాజ మార్గమని చిన్న చిన్న కేసులతో కక్షలు పెంచుకుని కోర్టుల చుట్టూ తిరుగుతూ సమయాన్ని డబ్బులను వృధా చేసుకోవద్దని, జుడిషియల్ డిపార్ట్మెంట్ ఇచ్చిన అవకాశాన్ని ప్రతి ఒక్కరు సద్వినియోగం చేసుకో వాలని తెలిపారు. పోలీస్ అధికారులు కోర్టు విధులు నిర్వహించే కానిస్టేబుల్ లు మరియు పోలీస్ సిబ్బంది రాజీ పడ్డ దగిన కేసులను గుర్తించి ఇరువర్గాల వారికి సమాచారం ఇచ్చి రాజీ కి అవకాశం కల్పిస్తారని సూచిం చారు.మరిన్ని వివరాలను కొసం సంబంధిత పోలీస్ స్టేషన్ అధికారులను సంప్రదించాల్సిందిగా ఎస్పి తెలియజేసారు.

## బాసర ఘనంగా దత్త వేడుకలు




**నిర్మల్ ప్రతినిధి ( మన వెలుగు ) డిసెంబర్ 12 :**బాసర ప్రసిద్ధ పుణ్యక్షేత్రమైన శ్రీ దత్తాత్రేయుని ఆలయంలో దత్త జయంతిని పురస్కరించుకుని భక్తులు దత్తాత్రేయు నికి ప్రత్యేక అభిషేకం పూజలు చేశారు. దత్తాత్రేయ,విష్ణు స హస్రనామ,మహా మంగళహారతి కార్యక్రమంలో భక్తులు పెద్ద సంఖ్యలో హాజరై భజనలు చేశారు. కీర్తనలు ఆలపిం చారు.ఈ సంద ర్భంగా దత్తాత్రేయ మూలవిరాట్‌ను సుందరంగా అలంకరించారు.అఖండ హరినామ సప్త సందర్భంగా ఆలయంలో శ్రీ దత్తపారాయణం,దత్తాత్రేయని జీవిత చరిత్ర వంటి విశేష భక్తి కార్యక్రమాలు ఘనంగా కొనసాగుతున్నాయి.శ్రీ నృసింహ సరస్వతి సయం దేవ్ సేవా సమితి ఆధ్వర్యంలో భక్తులు పెద్ద సంఖ్యలో దత్తా త్రేయుని మాల ధారణ స్వీకరించి ఆలయంలో అనుష్టానం చేస్తున్నారు. ఈనెల 15 వరకు దత్తాత్రేయుని జయంతి ఉత్సవాలు అంగరంగ వైభవంగా నిర్వహిస్తామన్నారు.

## అంబేద్కర్ యూనివర్శిటీ ఉప కులపతి గంటా చక్రపాణికీ అభినందన వెల్లువ



**కూకట్పల్లి ( మన వెలుగు ) డిసెంబర్ 12 :**హైదరాబాద్ లోని అంబేద్కర్ యూనివర్శిటీ విసీ చాంబర్ లో గురువారం నాడు జేఎన్టీయుహెచ్ జేఏసీ రాష్ట్ర చైర్మన్ మంద రంజిత్ కుమార్ రాష్ట్ర మాల సంఘాల ఆధ్వర్యంలో డాక్టర్. బి.ఆర్. అంబేద్కర్ యూనివర్శిటీ వైస్ ఛాన్సలర్ గంటా చక్రపాణిని మర్యాదపూర్వకంగా కలిసి పూలబొకే తో ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం చక్రపాణికీ డాక్టర్. బి.ఆర్.అంబేద్కర్ సార్వత్రిక విశ్వవిద్యాలయంకీ వైస్ చాన్సలర్ గా నియమించడం గర్వంగా ఉందని, తమ జాతికి చెందిన వారికి ఉన్నత పదవి రావడంతో తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వానికి ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. భవిష్యత్తులో కూడా అర్హత కలిగిన మాల ప్రొఫెసర్లకు ప్రభుత్వంలోని ఉన్నత పదవులు దక్కేలా చూడాలని ఈ సందర్భంగా రాష్ట్ర ప్రభుత్వాన్ని కోరారు. ఈ అభినందనల కార్యక్రమంలో మాల మహానాడు జాతీయ అధ్యక్షుడు జి. చెన్నయ్య, రాష్ట్ర అధ్యక్షుడు బి. వెంకటేశ్వర్లు, రాష్ట్ర ప్రధాన కార్యదర్శి మంద రంజిత్ కుమార్ రాష్ట్ర నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# ఎస్ఐ నియమించేది ఎన్నడో..?



**- భద్రత పర్యవేక్షించే అధికారి లేకపోవడం పై ఆంతర్యం ఏమిటి..?**

**ముధోల్ ( మన వెలుగు ) డిసెంబర్ 12 :**నియోజకవర్గ కేంద్రమైన ముధోల్ పోలీస్ స్టేషన్ లో స్టేషన్ అధికారి ఎస్ఐ లేకపోవడంతో గత నెల రోజుల నుండి భద్రత సన్నగిల్లుతుంది. వివరాల్లోకి వెళితే ముధోల్ తో పాటు ఆయా గ్రా మాల్లో భద్రతను పర్యవేక్షించాల్సిన అధికారి ఎస్ఐ నెల రోజులు నుండి పోలీస్ స్టేషన్ లో నియమించకపోవ దంతో పలువురు అసహనం వ్యక్తం చేస్తున్నారు. ముధోల్ మహారాష్ట్ర సరిహద్దు ప్రాంతం కావడంతో నిత్యం రేషన్ బియ్యం, మద్యం రవాణా వి చ్చల విడిగా కొనసాగుతుంది. దీంతో భద్రత పర్యవేక్షిం చాల్సిన అధికారి లేక పోవడంతో యదేచ్ఛగా అక్రమ దందా మూడు పువ్వులు ఆరు కాయలుగా అన్నట్టుగా కొనసాగుతుంది . దీంతో పాటు స్థానిక పోలీస్ కార్యాల యం ముందు నుండే రాత్రుల్లో మొరం మాఫియా యదే చ్ఛగా తరలించుకొని సొమ్ము చేసుకుంటున్నారు. ఏది ఏమై నప్పటికీ ముధోల్ నియోజకవర్గ పోలీస్ సర్కిల్ కార్యాలయంలో శాంతి భద్రతలను పర్యవేక్షించాల్సిన అధికారిని ఎస్ఐ ని వెంటనే నియమించాలని స్థానికులు కోరుతున్నారు.


# సన్ షైన్ గ్లోబల్ స్కూల్ వారు నిర్వహించిన ఖేల్ మహోత్సవ్ 2024




**శేర్లింగంపల్లి ( మన వెలుగు ) డిసెంబర్ 12 :** శేరిలింగంపల్లి చందానగర్ డివిజన్ లోగల పిజేఆర్ స్టేడియంలో సన్ షైన్ గ్లోబల్ స్కూల్ వారు నిర్వహించిన ఖేల్ మహోత్సవ్ 2024 కార్యక్రమానికి అడిషనల్ కమిషనర్ ఆఫ్ పోలీస్ కృష్ణ ప్రసాద్, మాజీ కౌన్సిలర్ వీరేశం గౌడ్, హెూప్ ఫౌండేషన్ ఛైర్మెన్ కొండా విజయ్, రాష్ట్ర యువజన నాయకులు రాగం అభిషేక్ యాదవ్ తో కలిసి ముఖ్య అతిథులుగా పాల్గొన్న శేరిలింగంపల్లి కార్పొరేటర్ రాగం నాగేందర్ యాదవ్. అనంతరం ఒలింపిక్ జ్యోతిని వెలిగించి కార్యక్రమాన్ని ప్రారంభించారు.ఈ సందర్భంగా సన్ షైన్ గ్లోబల్ స్కూల్ విద్యార్థులు పలు పోటీల్లో గెలుపొందిన ప్రథమ, ద్వితీయ, తృతీయ విజేతలకు కార్పొరేటర్ మెడల్స్ వేసి షిల్డ్ లను ప్రధానం చేశారు. ఈ సందర్భంగా కార్పొరేటర్ రాగం నాగేందర్ యాదవ్ గ మాట్లాడుతూ విద్యార్థులకు చదువుతో పాటు క్రీడలు ఎంతో అవసరమని అన్నారు. క్రీడలతో మానసిక ఉల్లాసంతో పాటు ఆరోగ్యంగా ఉంటారని తెలిపారు. ఫిట్నెస్ పై అవగాహన కల్పిస్తూ చేపట్టిన ఖేల్ మహోత్సవ్ లో పాల్గొనడం పట్ల సంతోషంగా ఉందని పేర్కొన్నారు. ఇందుకు ముందుకొచ్చిన నిర్వాహకులను అభినందించారు. యువత చెడు అలవాట్లకు బానిస కాకుండా ఆరోగ్యంపై ప్రత్యేక దృష్టి వహించాలని అన్నారు. శేరిలింగంపల్లి లోని అన్ని స్కూల్స్ ఇలాంటి స్పోర్ట్స్ మీట్ ను ఏర్పాటుచేసి ఉత్సాహంతో ముందుకు సాగాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో సన్ షైన్ గ్లోబల్ స్కూల్ ఛైర్మెన్ పవన్ కుమార్, ప్రిన్సిపాల్ రాధిక, టీచర్స్ చిన్మయి, వాణి, ఉష, చంద్రశేఖర్, సరిత విద్యార్థులు వారి తల్లితండ్రులు తదితరులు పాల్గొన్నారు.

# కంచె చేనును మేసింది అనే చందంగా భూ రికార్డుల ట్యాంపరింగ్





**దొంగ చేతికి తాళాలు... కబ్జాదారులకు వరాలు...?**

**జగిత్యాల ప్రతినిధి ( మన వెలుగు ) డిసెంబర్ 12 :**స్థానిక జగిత్యాల పట్టణంలో గల అర్బన్ తహసిల్దార్ కార్యాలయంలో మోతె గ్రామానికి సంబంధించిన భూ రికార్డులలో నర్రా. పెద్దిరాజులు అనే వ్యక్తి పేరు పై గల అరగుంట స్థలాన్ని నర్రా రమేష్ అనే మాజీ (వి ఆర్ ఏ) సుమారు 2015-16 సంవత్సరాల కాలవ్యవధిలో, నర్రా పెద్దిరాజులు అనే వ్యక్తి పేరు పై గల అరగుంట స్థలాన్ని నర్రా.రమేష్ అనే వ్యక్తి తనకున్న తహశీల్దార్ కార్యాలయ పాత పరిచయాల పలుకుబడితో అరగంటను గుంట నరగా తప్పుడు రికార్డులు రాయించినట్లుగా సమాచారం. అసలు హక్కుదారులు అయిన బొల్లం అజయ్ కుమార్ అనే వ్యక్తి సమాచార హక్కు చట్టాన్ని వినియోగించి మోతే గ్రామానికి సంబంధించిన పూర్వ పహాని రికార్డులను వెలికి తీయగా రికార్డులలో నర్ర పెద్దిరాజు అనే వ్యక్తిపై వాస్తవి కంగా కేవలం అరగుంట మాత్రమే నమోదు అయి ఉన్నది. కానీ అదే సర్వే నెంబర్ లో నర్ర రమేష్ అనే వ్యక్తి తనకు గుంటనర ఉన్నట్లుగా రుజువు చేసుకోవడానికి అది తెలివితో 1/2 పక్కన 1 చేర్చి 11/2 గా టాంపరింగ్ చేశాడు. కానీ సంవత్సరాలు మారిన భూరికార్డు సర్వే నెంబర్ లో ఉండే స్థల విస్తీర్ణం మారదు. టాంపరింగ్ చేయడం వల్ల అసలు ఉన్న విస్తీర్ణం కన్నా ఒక గుంట విస్తీర్ణం ఎక్కువ రావడంతో అసలు దొంగతనం బయట పడింది ఇదే విషయాన్ని అసలు భూహక్కుదారులు ప్రజావాణిలో ఫిర్యాదు చేయడం ద్వారా జగిత్యాల ఆర్డిఓ కార్యాలయానికి పై సమస్య సిఫార్సు చేయబడింది. విచారణలో జగిత్యాల అర్బన్ తాసిల్దార్ కార్యాలయంలో మోతె గ్రామానికి సంబంధించిన 164/ ఇ అనే సర్వే నెంబర్లో ఉన్న మొత్తం విస్తీర్ణం నాలుగు గుంటలు కాగా 5 గుంటలు రావడంతో ట్యాంపరింగ్ చేసినట్టుగా నివేదికను బొల్లం అజయ్ కుమార్ కు అందజేశారు. 164/ఇ అనే సర్వే నెంబర్ ను ట్యాంపరింగ్ చేసిన నర్ర రమేష్ అనే మాజీ వి ఆర్ ఏ కటకటాల పాలవుతాడనే నెపం తో తన కొడుకు కార్తీక్ తో కలిసి అసలు భూహక్కుదారులైన బొల్లం అజయ్ కుటుంబం పై కత్తులు ఇనుపరాడ్ లతో విచక్షణా రహితంగా తలపై చేతులపై అధిక రక్తస్రావం అయ్యేలాగా దాడి చేశారు. 100 కు డయల్ చేసిన బొల్లం అజయ్ కుమార్ జగిత్యాల రూరల్ పోలీస్ స్టేషన్లో , దాడి చేసిన నర్రా.రమేష్ కుటుంబంపై కేసు నమోదు చేయించినట్లు సమాచారం.

**రికార్డుల ట్యాంపరింగ్ కు సహకరించింది ఎవరు...?**

ట్యాంపరింగ్ చేసినట్లు రుజువయింది.కానీ చర్యలు తీసుకునే పరిస్థితులు కరువైంది. అర్బన్ తహసీల్దార్ కార్యాలయ ముందు బైఠాయించిన భూ బాధితులు నర పెద్దిరాజు అనే వ్యక్తిపై కేవలం అరగంట మాత్రమే ఉన్న ప్పటికీ భూమిని కబ్జా చేయాలనే ఉద్దేశంతో నర్రా రమేష్ తన పలుకు బడితో రికార్డ్ రూమ్లలో భద్రంగా భద్రపరిచిన రికార్డులను ట్యాంపరింగ్ చేసిన అతనిపై ఎలాంటి చర్యలు తీసుకోవడం లేదని అసలు భూ రికార్డులను ట్యాంపరింగ్ ఎవరి సహకారంతో ఏ స్థాయి అధికారి సహకారంతో ట్యాంపరింగ్ చేశాడో విచారణ జరిపించి తిరిగి గుంట నలను అరగంటగా సరి చేయాలని బొల్లం అజయ్ కుమార్ అతని కుటుంబం ధర్నాకు దిగారు.

# దేవరకద్ర నియోజకవర్గం అభివృద్ధి సాధించింది బిఆర్ఎస్ ప్రభుత్వంలోనే

**ప్రజల కోసం పనిచేసే బిఆర్ఎస్ పార్టీ నాయకులపై అవినీతి అక్రమ ఆరోపణలు చేస్తే సహించేది లేదు**

**ఉమ్మడి జిల్లా మాజీ సిడిసి ఛైర్మన్ బీసం చెన్నకేశవరెడ్డి**




**వనపర్తి ప్రతినిధి (మన వెలుగు) డిసెంబర్ 12 :** కాంగ్రెస్ పార్టీ ఒత్తిళ్లకు లోబడి పోలీసులు తనని అక్రమంగా అరెస్టు చేశారని బిఆర్ఎస్ నాటేల్లి మాజీ సర్పంచుల సంఘం అధ్యక్షులు ఎద్దుల నాగేష్ అన్నారు. తెలంగాణలో కాంగ్రెస్ ప్రభుత్వం రైతులకు చెల్లిస్తున్న బోనస్ డబ్బులకు ఆశపడి ఇతర రాష్ట్రాల నుండి సన్న వడ్లు కొనుగోలు చేసి ఇక్కడ అమ్ముతున్నారనే నేపంతో మాజీ సర్పంచ్ ఎద్దుల నాగేష్ పై కుట్రపూరితంగా కేసు నమోదు చేయడం తగదని బిఆర్ఎస్ మండల పార్టీ ఆధ్వర్యంలో గురువారం కొత్తకోట పోలీస్ స్టేషన్ ఆవరణలో విలేకరుల సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా కొత్తకోట మాజీ సిడిసి చైర్మన్ బీసం చెన్నకేశవరెడ్డి మాట్లాడుతూ ఎద్దుల నాగేష్ దంపతులు ఇరువురు గ్రామ సర్పంచ్ గా బాధ్యతాయుతంగా గుడి నుండి బడి వరకు గ్రామ అభివృద్ధికి సీసీ రోడ్లు డ్రైనేజీ నిర్మాణాలు చేసి గ్రామ అభివృద్ధికి పునాదిరాలుగా పనిచేసిన వారిపై తప్పుడు ఆరోపణలు చేయడం సరికాదని అన్నారు. ప్రజలకు ఎవరికీ ఎక్కడ ఎప్పుడు పనిచేయని నాయకులు నేడు కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చీరాగానే మండల కాంగ్రెస్ నాయకులు బిఆర్ఎస్ నాయకులపై తప్పుడు వ్యక్తిగత ఆరోపణలు చేస్తూ వ్యక్తిగత కేసులు చేయించడం సరికాదని విమర్శించారు. గత పది సంవత్సరాల బిఆర్ఎస్ పాలన అభివృద్ధిని తప్పు పట్టడాన్ని తీవ్రంగా ఖండించారు. అధికారాన్ని అడ్డుపెట్టుకుని అక్రమ వడ్ల వ్యాపారమని నిందలు వేస్తూ అధికార దుర్వినియోగానికి పాల్పడటం సబబు కాదన్నారు. ప్రస్తుతం మూడోసారి అధికారంలో ఉన్నటు వంటి కేంద్ర ప్రభుత్వం కష్టించి పంటలు పండించే రైతులకు గిట్టుబాటు ధరలు అందుబాటులో భాగంగా రైతు పండించిన పంటను ఏ రాష్ట్రంలోనైనా అమ్ముకోవచ్చు అనే చట్టాన్ని అమలు చేసిన విషయాన్ని కాంగ్రెస్ నాయకులు గుర్తు చేసుకోవాలన్నారు. ముఖ్యంగా బిఆర్ఎస్ నాయకులను లొంగదీసుకోవలనే నేపథంతో నేడు మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు ఇబ్బందులకు గురి చేయడంని బిఆర్ఎస్ పార్టీ ఆధ్వర్యంలో తీవ్రంగా ఖండిస్తుందన్నారు. అనంతరం నాటవేల్లి గ్రామం మాజీ సర్పంచ్ల సంఘం అధ్యక్షులు ఎద్దుల నాగేష్ మాట్లాడుతూ ఎదుగుదలను ఓర్వలేని కొందరు తను ఇతర రాష్ట్రాల నుండి వడ్లు కొనుగోలు చేసి తెలంగాణలో అమ్ముతున్నాన ని తప్పుడు ఆరోపణలు చేస్తూ రాజకీయ దురుద్దేశంతో పోలీసులచే అరెస్టు చేయించారని మండిపడ్డారు. తెలంగాణ చుట్టు పరిసర రాష్ట్రాల్లో తాను వడ్లు కొనుగోలు చేసి అమ్మినట్లయితే రాజకీయలకు దూరంగా సన్యాసం తీసుకుంటానని పేర్కొన్నారు. ఎవరైనా తప్పు చేస్తే వేలెత్తి చూపించి ఖండించే బిఆర్ఎస్ పార్టీ ఉద్యమాలతో ఏర్పడిందని.. అటువంటి పార్టీలో తప్పులకు తావులేదని.. ఎవరైతే తప్పుడు ఆరోపణలు చేస్తున్నరో వారు సమగ్రంగా విచారణ చేసి ఆధారాలతో బాధ్యతగా పోలీస్ స్టేషన్లో కేసులు నమోదు చేయించి దండింప చేయాలన్నారు. అలాగే ఏదైనా వడ్ల సంచుల వివాహం అధికారుల అనుమతులు టోకెన్ లేనిది లోపలికి రాదని సూపర్వైజ ర్ , సివిల్ సూపర్వైజర్ లు విచారణ చేయాలని పేర్కొన్నారు. మహబూబ్నగర్ జిల్లాకు నవోదయ గురుకుల పాఠశాల మంజూరు విషయంపై దేవరకద్ర మాజీ ఎమ్మెల్యే ఆల వెంకటేశ్వర్ రెడ్డి మంగళవారం విలేకరుల సమావేశంలో మాట్లాడిన విషయాలను ఉద్దేశించి మాజీ జెడ్పిటిసి పొగాకు విశ్వేశ్వర్ , మాజీ ఎంపీపీ గుంత మౌనిక మల్లేష్ మాట్లాడారు. నవోదయ గురుకుల పాఠశాల ఏర్పాటుకు మాజీ ఎమ్మెల్యే ఆల వెంకటేశ్వర్ రెడ్డి ఎంపీ మన్నె శ్రీనివాస్ రెడ్డిల కృషి కూడా ఉందని మహబూబ్నగర్ జిల్లాకు మంజూరైన గురుకుల పాఠశాలను దేవరకద్రలో ఏర్పాటు చేయాలని.. కాంగ్రెస్ ఎమ్మెల్యే జిఎంఆర్ కు ఎంపీ డీకే అరుణకు విజ్ఞప్తి మేరకు తెలియజేశారన్నారు. అంతేకాకుండా గత బిఆర్ఎస్ పదేళ్ల పాలల్లో మాజీ ఎమ్మెల్యే ఆల వెంకటేశ్వర్ రెడ్డి చేసిన అభివృద్ధి చెక్ డ్యాములు , బ్రిడ్జి నిర్మాణాలు , సీసీ రోడ్లు , డ్రైనేజీలు , ప్రజా సంక్షేమ పథకాలు వంటి వాటిని కూడా వక్రీకరిస్తూ మాట్లాడడం సరికాదన్నారు. అలాగే కొత్తకోట , భూత్పూర్ మున్సిపల్ పట్టణంలో 40 కోట్ల నిధులు తీసుకువచ్చి రోడ్డు డివైడర్లతో పాటు స్మశాన వాటికలు బాలుర ఉన్నత పాఠశాల , ఇంటిగ్రేటెడ్ మార్కెట్ నిర్మాణం , బస్తీ దావకాన , పల్లె పట్టణ ప్రకృతి వనాలు వంటివాటిని అభివృద్ధి చేసిన ఘనత మాజీ ఎమ్మెల్యే ఆలదన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ జడ్పిటిసి పొగాకు విశ్వేశ్వర్ , మాజీ ఎంపీపీ గుంత మౌనిక మల్లేష్ , మాజీ సిడిసి చైర్మన్ బిసం చెన్నకేశవరెడ్డి , 11వ వార్డు ఇన్చార్జ్ నారమాన్ అయ్యన్న , మాజీ సర్పంచ్ అధ్యక్షులు ఎద్దుల నాగేష్ , రాణీ పేట శ్రీనివాసులు యాదవ్ , కౌన్సిలర్ నాగన్న సాగర్ , రాములు యాదవ్ , మున్సిపల్ కోఆప్షన్ సభ్యులు వసిన్ ఖాన్ , మాజీ వ్యవసాయ మార్కెట్ డైరెక్టర్ కృష్ణయ్య గౌడ్ , యూత్ నాయకులు శ్రీనివాస్ జి , యువ నాయకులు సాదిక్ , షకీల్ బిఆర్ఎస్ నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# ఆత్మాహుతి బాంబు దాడి.. తాలిబన్ల మంత్రి ఖలీల్ మృతి




ఇస్లామాబాద్ : అఫ్గానిస్థాన్ లోని తాలిబన్ల శరణార్థుల తాత్కాలిక మంత్రి ఖలీల్ ఉర్ రహ్మాన్ హక్కనీ బుధవారం రాజధాని కాబూల్‌లో ఆత్మాహుతి బాంబుదాడికి ప్రాణాలు కోల్పోయారు. ఆయనతోపాటు మరో ఆరుగురు మృతి చెందారు. ఇస్లామిక్ స్టేట్ మిలిటెంట్ గ్రూపు ఈ దాడికి పాల్పడిందని తాలిబన్ అధికార ప్రతినిధి ఒక ప్రకటనలో తెలిపారు. ఈ దాడికి తామే బాధ్యులమని ఇంతవరకు ఆ మిలిటెంట్ గ్రూపు ప్రకటించలేదు.అఫ్గానిస్థాన్ నుంచి 2021లో విదేశీ బలగాలు వైదొలగిన తరువాత ఏర్పడిన తాలిబన్ల మధ్యంతర ప్రభుత్వంలో శరణార్థుల మంత్రిగా బాధ్యతలు నెరవేరుస్తున్నారు. బుధవారం మసీదులో ప్రార్థనలు చేసి బయటకు వస్తున్న సమయంలో ఈ దాడి జరిగింది. హక్కనీ నెట్‌వర్క్‌లో కీలక పాత్ర వహించిన ఖలీల్‌ఉర్ రహ్మాన్ మృతికి పాకిస్థాన్ విదేశాంగ మంత్రి ఇషాక్‌దార్ తీవ్ర దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు.ఆఫ్ఘనిస్తాన్ రాజధాని కాబూల్‌లో భారీ పేలుడు సంభవించింది. ఈ పేలుడులో తాలిబన్ ప్రభుత్వ మంత్రి సహా 12 మంది మరణించారు. నివేదికల ప్రకారం.. మంత్రిత్వ శాఖ సమావేశం జరుగుతున్న ప్రాంగణంలో పేలుడు సంభవించింది.ఆఫ్ఘనిస్థాన్ రాజధాని కాబూల్‌లో భారీ పేలుడు సంభవించింది. బుధవారం కాబూల్‌లోని శరణార్థుల మంత్రిత్వ శాఖ కాంపౌండ్‌లో జరిగిన పేలుడులో తాలిబాన్ శరణార్థుల మంత్రి ఖలీల్ రహ్మాన్ హక్కానీ, అతని ముగ్గురు అంగరక్షకులు సహా 12 మంది మరణించారు. నివేదికల ప్రకారం ఖోస్ట్ నుంచి వస్తున్న వ్యక్తుల బృందానికి హక్కానీ ఆతిథ్యం ఇస్తున్నప్పుడు ఈ దాడి జరిగింది. వార్తా సంస్థ రాయిటర్స్ ప్రకారం ఈ దాడిలో హక్కానీ మరణించినట్లు తాలిబాన్ ప్రభుత్వ ప్రతినిధి ధృవీకరించారు.ప్రస్తుతం ఆ దేశ రాజధాని కాబూల్‌లోని మంత్రిత్వ శాఖ ప్రాంగణంలో ఈ పేలుడు ఎలా జరిగింది? ఎవరు చేశారు అనేదానికి సంబంధించి ఎక్కువ సమాచారం వెల్లడి కాలేదు. అయితే కాబూల్‌లోని శరణార్థుల మంత్రిత్వ శాఖ ఆవరణలో జరిగిన ఆత్మాహుతి దాడి చేసినట్లు తెలుస్తోంది. అంతర్గత వ్యవహారాల మంత్రిత్వ శాఖ నుంచి అందిన సమాచారం ఆధారంగా ఈ దాడి ఆత్మాహుతి దాడి అని అభివర్ణించింది. మీడియా కథనాల ప్రకారం ఆత్మాహుతి బాంబర్ తనను తాను పేల్చుకుని మరణించాడు. చాలా మంది గాయపడ్డారు.

ఆగస్టు 2021లో ఆఫ్ఘనిస్తాన్‌లో తాలిబాన్ అధికారంలోకి వచ్చిన తర్వాత తాలిబాన్ అంతర్గత మంత్రి సిరాజుద్దీన్ హక్కానీ మామ, హక్కానీ నెట్‌వర్క్‌లో కీలక వ్యక్తి. ఖలీల్ రెహ్మాన్ హక్కానీ 7 సెప్టెంబర్ 2021న శరణార్థుల తాత్కాలిక మంత్రిగా నియమితులయ్యాడు.ఇస్లామిక్ స్టేట్, తాలిబాన్‌ల మధ్య కొనసాగుతున్న ఘర్షణలే ఈ దాడికి కారణం అని ప్రాథమిక నివేదికలు పేర్కొంటున్నాయి, అయితే ఈ దాడి తమ పనే అంటూ ఏ సంస్థ ఇంకా ప్రకటించలేదు.నివేదికల ప్రకారం ఇస్లామిక్ స్టేట్ ఖొరాసన్ ప్రావిన్స్ (%ఖూఖూ-ఖ%) తరచుగా ఇటువంటి దాడులను చేస్తోంది. ఇది గత కొన్ని నెలలుగా తాలిబాన్ ప్రభుత్వంతో ఉద్రిక్తతలు పెంచింది. ప్రస్తుతం ఘటనపై పూర్తి వివరాల కోసం దర్యాప్తు చేస్తున్నారు.

# సిరియా అంతర్యుద్ధంలో చిక్కుకున్న భారతీయులు..



సిరియా: తాజాగా సిరియాలో నెలకొన్న అంతర్యుద్ధంలో చిక్కుకుపోయిన భారతీయులను వెనక్కి తీసుకొచ్చేందుకు భారత ప్రభుత్వం నడుం బిగించింది. సుమారు 75 మందిని సిరియాలోని కల్లోల ప్రాంతం నుంచి సురక్షితంగా బయటకు తీసుకొచ్చింది. వారిలో 44 మంది జైరీన్ (ఇస్లామిక్ ఆధ్యాత్మిక యాత్రికులు) ఉన్నారని భారత విదేశాంగ శాఖ ప్రకటించింది.%ప్రపంచంలో ఏ మూలకు వెళ్లినా ఇప్పుడు భారతీయులు కనిపిస్తున్నారు. ప్రపంచంలో ఎక్కడ ఏ సంక్షోభం తలెత్తినా.. అక్కడ చిక్కుకున్న భారతీయులను సురక్షితంగా స్వదేశానికి చేర్చేందుకు భారత ప్రభుత్వం 'ఆపరేషన్లు' చేపడుతోంది. రష్యా-ఉక్రెయిన్ మధ్య యుద్ధం ప్రారంభమైనప్పుడు ఉక్రెయిన్‌లో చిక్కుకుపోయిన భారతీయ వైద్య విద్యార్థులు, ఇతరులను సురక్షితంగా వెనక్కి తీసుకొచ్చేందుకు 'ఆపరేషన్ గంగా' చేపట్టిన విషయం అందరికీ గుర్తుండే ఉంటుంది. ఇప్పుడు తాజాగా సిరియాలో నెలకొన్న అంతర్యుద్ధంలో చిక్కుకుపోయిన భారతీయులను వెనక్కి తీసుకొచ్చేందుకు భారత ప్రభుత్వం నడుం బిగించింది. సుమారు 75 మందిని సిరియాలోని కల్లోల ప్రాంతం నుంచి సురక్షితంగా బయటకు తీసుకొచ్చింది. వారిలో 44 మంది జైరీన్ (ఇస్లామిక్ ఆధ్యాత్మిక యాత్రికులు) ఉన్నారని భారత విదేశాంగ శాఖ ప్రకటించింది. జమ్ము-కాశ్మీర్‌కు చెందిన ఈ 44 మంది సిరియాలోని ఇస్లాంలో షియా వర్గానికి చెందిన పవిత్ర స్థలాల్లో ఒకటైన 'సైదా జైనాబ్' వద్ద వీరంతా చిక్కుకున్నారు. సరిగ్గా అదే సమయంలో సిరియా రాజధానిని తిరుగుబాటు దళాలు హస్తగతం చేసుకోవడం, 24 ఏళ్ల పాటు అధ్యక్షుడిగా పనిచేసిన నియంత మహమ్మద్ అల్ బషీర్ దేశం విడిచి రష్యాకు పారిపోవడం జరిగాయి. పూర్తి అల్లకల్లోలంగా ఉన్న ఆ దేశం నుంచి తమను స్వదేశానికి పంపాలని అభ్యర్థించారు. వారితో పాటు వేర్వేరు కారణాలతో సిరియాలో ఉంటున్న భారతీయులు కూడా స్వదేశానికి తిరిగొచ్చే ప్రయత్నాల్లో భాగంగా అక్కడున్న భారత దౌత్య కార్యాలయాన్ని సంప్రదించారు. దీంతో వారిని సిరియా రాజధాని డెమాస్కస్ నుంచి పొరుగుదేశం లెబనాన్ రాజధాని బీరుట్‌కు తరలించారు. బీరుట్ నుంచి భారత్‌లోని వివిధ నగరాలకు కమర్షియల్ ఎయిర్‌లైన్స్ సేవలు కొనసాగుతున్నాయి. వాటిలో తమ తమ స్వస్థలాలకు చేరుకునేలా దౌత్యాధికారులు సహకరించారు.అసలే దశాబ్దాలుగా సిరియా అంతర్గతంగా తీవ్ర సంక్షోభాన్ని ఎదుర్కొంటోంది. ప్రపంచంలోనే అత్యంత కిరాతక ఉగ్రవాద సంస్థగా పేరుమోసిన "ఇస్లామిక్ స్టేట్ ఆఫ్ ఇరాఖ్ అండ్ సిరియా (%ఖూఖూ%)" పురుడు పోసుకున్నది కూడా ఈ దేశంలోనే. ఓవైపు నియంత అల్ బషీర్ పాలన, మరోవైపు "హయత్ తహ్రీర్ అల్-షాం" తిరుగుబాటుదారులు, ఇంకోవైపు %ఖూఖూ% ఉగ్రవాదులు.. ఇలా అన్ని రకాలుగా తీవ్రమైన హింస, నిర్బంధాన్ని ఎదుర్కొంటున్న ఆ దేశం నుంచి మిలియన్ల సంఖ్యలో శరణార్థులుగా యూరప్ సహా ప్రపంచంలోని వివిధ దేశాలకు వలసపోయారు. ప్రస్తుతం నియంత పాలన పోయి గతంలో తిరుగుబాటుదారుల పాలన రావడం "పెనం మీద నుంచి పొయ్యి"లో పడ్డట్టుగా మారిందని అంతర్జాతీయ వ్యవహారాల విశ్లేషకులు అభిప్రాయపడుతున్నారు. అయితే పొరుగుదేశం తిరుగుబాటుదారుల చేతిలోకి వెళ్లడంతో గత ప్రభుత్వం దాచిపెట్టిన క్షిపణులు, ఇతర మారణాయుధాలను తమ దేశానికి వ్యతిరేకంగా ప్రయోగిస్తారన్న భయంతో ఇజ్రాయిల్ ఇప్పుడు సిరియాపై విరుచుకుపడింది. సైనిక స్థావరాలు, ఆయుధ భాండాగారాలను లక్ష్యంగా చేసుకుని మిస్సైల్ దాడులు, ఎయిర్‌స్ట్రైక్స్ నిర్వహిస్తోంది.ఇలాంటి అత్యంత తీవ్ర సంక్షోభ పరిస్థితుల్లోనూ అక్కడ భారతీయులు కొందరు సంచరిస్తూ ఇరుక్కుపోయారు. వారిలో కొందరు ఇప్పటికే దౌత్య కార్యాలయాన్ని సంప్రదించడంతో దేశం దాటి బయటపడేందుకు సహాయం లభించింది. ఇంకా సహాయం అందుకోవాల్సినవారు ఉన్నారని భారత ప్రభుత్వం భావిస్తోంది. వారి కోసం సిరియా రాజధాని డెమాస్కస్‌లో ఉన్న భారత రాయబార కార్యాలయంలో ఒక హెల్ప్‌లైన్ ఏర్పాటు చేసింది.

# 172 దేశాల జీడీపీ కంటే ట్రంప్, మస్క్, వివేక్ రామస్వామి, కార్యవర్గ సభ్యుల ఆస్తులే

**టంప్ కార్యవర్గంలోని వారి ఆస్తుల విలువ 382.2 బిలియన్ డాలర్లు**

**ఎలాన్ మస్క్ సంపద 363.2 బిలియన్ డాలర్లు**

**ట్రంప్ ఆస్తులు 6.2 బిలియన్ డాలర్లు**





అమెరికా: ప్రపంచంలో అత్యంత సంపన్న దేశం ఏది? అంటే అమెరికా అని ఠక్కున చెబుతాం. అలాంటి అమెరికాను ఇప్పుడు పాలిస్తోన్న పాలకులు కూడా చాలామంది అత్యంత ధనికులు కావడం గమనార్హం. అమెరికా అధ్యక్షుడు ట్రంప్ సహా ఆయన కార్యవర్గంలో కీలక పదవుల్లో ఉన్న చాలామంది బిలియనీర్లే. ప్రపంచ కుబేరుడు ఎలాన్ మస్క్ డిపార్ట్‌మెంట్ ఆఫ్ గవర్నమెంట్ ఎఫిషియెన్సీ అధిపతిగా బాధ్యతలు చూస్తున్నారు.యూఎస్ న్యూస్ సంస్థ ప్రకారం... ఎలాన్ మస్క్ సహా ట్రంప్ కార్యవర్గంలోని వారి ఆస్తుల విలువ 382.2 బిలియన్ డాలర్లు. మన కరెన్సీలో రూ.32 లక్షల కోట్లకు పైగానే ఉంటుంది. ప్రపంచంలోని 172 దేశాల జీడీపీ కంటే ట్రంప్ కార్యవర్గంలోని బిలియనీర్ల ఆస్తులే ఎక్కువగా ఉన్నాయి. 2016లో ట్రంప్ తొలిసారి అధ్యక్షుడు అయిన సందర్భంలో ఆయన కార్యవర్గంలోని సభ్యుల ఆస్తుల విలువ 6.2 బిలియన్ డాలర్లు మాత్రమే.రియల్ ఎస్టేట్, హోటల్స్, సోషల్ మీడియా, తదితర వ్యాపారాల్లో ఉన్న ట్రంప్ కూడా కుబేరుడే. డిసెంబర్ 10 నాటికి ఆయన సంపద 6.2 బిలియన్ డాలర్లుగా ఉంది. ప్రపంచ కుబేరుడు ఎలాన్ మస్క్ సంపద 363.3 బిలియన్ డాలర్లు.యూకే రాయబారిగా ట్రంప్ ప్రతిపాదించిన వారెన్ స్టీఫెన్స్ ఆస్తుల విలువ 3.4 బిలియన్ డాలర్లు. విద్యాశాఖ మంత్రి లిండా మెక్‌మాన్ ఆస్తుల విలువ 3 బిలియన్ డాలర్లు. నాసా అడ్మినిస్ట్రేటర్‌గా ఎంపికైన జరాడ్ ఇస్సాక్‌మెన్ సంపద 1.7 బిలియన్ డాలర్లు. వాణిజ్య మంత్రి ఎలాన్ మస్క్‌తో పాటు డిపార్ట్‌మెంట్ ఆఫ్ గవర్నమెంట్ ఎఫిషియెన్సీని నడిపించనున్న వివేక్ రామస్వామి సంపద 1 బిలియన్ డాలర్లు. మిడిల్ ఈస్ట్ ప్రత్యేక ప్రతినిధి స్టీవెన్ విట్ కాఫ్, అమెరికాలో డిపార్ట్‌మెంట్ ఆఫ్ ఇంటీరియర్‌కు నేతృత్వం వహించనున్న డౌగ్ బర్గమ్ ఆస్తుల 1 బిలియన్ డాలర్ల చొప్పున ఉన్నాయి.

## శీతాకాలంలో నేపాల్‌లోని ఈ నగరం సందర్శించండి.. భూతల స్వర్గం ఇదేనేమో అనిపిస్తుంది..









ప్రపంచంలోని ఏకైక హిందూ దేశం నేపాల్. హిమాలయ పర్వతాల చెంత ఉండే ఈ అందమైన దేశం భూతల స్వర్గం. నేపాల్‌లో సందర్శించడానికి చాలా ప్రసిద్ధి చెందిన ప్రదేశాలున్నాయి. ఇందులో పోఖరా చాలా ప్రజాదరణ పొందింది. జనసమూహానికి దూరంగా..నిశ్శబ్ద ప్రదేశానికి వెళ్లాలనుకుంటే పోఖరా పర్యటనను ప్లాన్ చేసుకోవచ్చు. ఈ అందమైన ప్రదేశాలను అన్వేషించవచ్చు.%నేపాల్‌లో సందర్శించడానికి చాలా అందమైన ప్రదేశాలు ఉన్నాయి. ముఖ్యంగా ప్రయాణం, కొత్త ప్రదేశాలను అన్వేషించడానికి ఇష్టపడే వారికి కుటుంబ సభ్యులతో లేదా స్నేహితులతో ఏదైనా ప్రత్యేక స్థలాన్ని సందర్శించాలనుకుంటే నేపాల్ వెళ్లేందుకు ప్లాన్ చేసుకోవచ్చు. ఇక్కడ పోఖారాను సందర్శించవచ్చు. పోఖారా చాలా అందమైన ప్రదేశం. పోఖారా ఆ దేశంలో ప్రసిద్ధ పర్యాటక కేంద్రం. దీనిని పర్యాటకులు సందర్శించడానికి ఇష్టపడతారు. పోఖారాలోని ఈ అందమైన ప్రదేశాలను ఎలా అన్వేషించవచ్చో తెలుసుకుందాం..ఫేవా సరస్సు ఫేవా సరస్సు నేపాల్‌లోని రెండవ అతిపెద్ద సరస్సు. ఇది ఒక ప్రసిద్ధ పర్యాటక ప్రదేశం. దీని ప్రత్యేకత ఏమిటంటే ఈ సరస్సులోని స్వచ్ఛమైన నీటిలో అన్నపూర్ణ , ధౌలగిరి పర్వత శ్రేణుల ప్రతిబింబం స్పష్టంగా కనిపిస్తుంది. ఇక్కడి సహజ దృశ్యం ఆకట్టుకుంటుంది. సమీపంలోని చెట్లు, మొక్కలు కూడా సరస్సులోని స్వచ్ఛమైన నీటిలో ఊగుతూ కనిపిస్తాయి. ఇక్కడ జన సంద్రానికి దూరంగా కొంత సమయం ప్రశాంతంగా గడిపే అవకాశం లభిస్తుంది. అంతే కాదు సూర్యాస్తమయం దృశ్యం కూడా చాలా మనోహరంగా కనిపిస్తుంది.

అన్నపూర్ణ సర్క్యూట్ ట్రెక్కింగ్ ఇష్టపడే వారు తరచుగా ఇక్కడికి వస్తుంటారు. ఈ ట్రెక్కింగ్ రెండు వేర్వేరు నదీ లోయల మధ్య సాగుతుంది. ఇక్కడ అన్నపూర్ణ శ్రేణి, ధౌలగిరి, మనస్లు, గంగాపూర్ణ, తిలిచో శిఖరం, పౌంగ్రా దాండ్ , పిసాంగ్ శిఖరం వంటి పర్వత దృశ్యాలను సమీపం నుండి చూసే అవకాశం లభిస్తుంది.శాంతి స్థూపం పోఖరాలో శాంతి స్థూపం ఉంది. ఇది కొండ పైభాగంలో ఉన్న బౌద్ధ స్మారక చిహ్నం. ఫేవా సరస్సు కూడా ఇక్కడ నుంచి చూడవచ్చు. పర్వతాలు అందాలు వాటి మధ్య ఈ స్థూపాలు ఇక్కడ వాతావరణం చాలా ప్రశాంతంగా కనిపిస్తుంది. పోఖారాను సందర్శించడానికి వెళితే శాంతి స్తూపాన్ని తప్పకుండా సందర్శించండి.విస్ జలపాతం పోఖారాలో డేవిస్ ఫాల్ కూడా ఆకర్షణీయమైన ప్రదేశం. ఇది భూగర్భంలో ఉంది. ఇది 500 మీటర్ల పొడవైన సొరంగం. ఇక్కడి చుట్టుపక్కల ప్రాంతం దట్టమైన చెట్లతో నిండి ఉంది. ఇది ఇతర జలపాతాల కంటే కొంచెం భిన్నంగా ఉంటుంది. ఈ సరస్సు గుప్తేశ్వర్ మహాదేవ్ అనే గుహ గుండా వెళుతుంది. ఇక్కడ నేపాల్ సంస్కృతిని చూసే అవకాశం లభిస్తుంది.గుప్తేశ్వర మహాదేవ గుహ గుప్తేశ్వర మహాదేవ గుహ డేవిస్ ఫాల్ దగ్గర ఉంది. గుహ ద్వారం వద్దకు తీసుకెళ్తున్న ఒక మురి మెట్లు ఉంది. ఈ గుహ శివలింగంలా కనిపిస్తుంది. ఇవి ప్రజల పాత ఇళ్లు అని నమ్ముతారు. ఇది గొప్ప మతపరమైన, పర్యాటక ప్రాముఖ్యతను కలిగి ఉంది.సారంగ కోట ఇది సారంగ కోట పర్వతంపై ఉన్న ఒక చిన్న గ్రామం. ఇది పోఖారా శివార్లలో ఉంది. పోఖారా లోయ దృశ్యాలు ఇక్కడ నుంచి చూడవచ్చు. అంతేకాదు ఈ ప్రదేశం పారాగ్లైడింగ్‌కు కూడా చాలా ప్రసిద్ధి చెందింది. ఇక్కడ సూర్యాస్తమయం అందమైన దృశ్యాన్ని చూడవచ్చు. అంతేకాదు అన్నపూర్ణ, ధౌలగిరి, మనస్లు, పోఖరా లోయ దృశ్యం కూడా ఇక్కడ నుంచి కనిపిస్తుంది.

## తైవాన్ చుట్టూ చైనా బలగాల మోహారం




బీజింగ్ : తైవాన్ ద్వీపం చుట్టుపక్కల సముద్ర జలాల్లో చైనా దూకుడు పెరిగింది. మూడు దశాబ్దాల్లో ఎన్నడూ లేని స్థాయిలో డ్రాగన్ తన బలగాలను తైవాన్ చుట్టుపక్కల మోహరించింది. దీంతో తైవాన్ జలసంధిలో సైనిక కార్యకలాపాలు పెరిగాయి. తాజాగా చైనా తన మోహరింపులపై బుధవారం స్పందించింది. తమ సార్వభౌమత్వాన్ని కాపాడుకోవడానికి అవసరమైన చర్యలు తీసుకుంటామని చెప్పింది. వేర్పాటువాద కార్యకలాపాలను ఏమాత్రం సహించమని పేర్కొంది.చైనా లోని తైవాన్ అఫైర్స్ ఆఫీస్ విభాగం ప్రతినిధి ఝుఫెంగ్లియాన్ మాట్లాడుతూ.. " తైవాన్ వేర్పాటువాదులు బాహ్యశక్తులతో కుమ్మక్కు అయ్యే చర్యలపై బీజింగ్ అత్యంత అప్రమత్తంగా ఉంది. మా దృష్టిలోకి రానిది ఏదీ జరగనీయం. దేశ సార్వభౌమత్వాన్ని కాపాడటానికి తైవాన్ జలసంధిలో సుస్థిరత నెలకొల్పడానికి అన్ని చర్యలు తీసుకొంటాం" అన్నారు. మరోవైపు ఈ మోహరింపులు ఎందుకోసమనే అంశంపై పీఎల్ఏ ఎటువంటి ప్రకటన చేయలేదు. ఇటీవల తైవాన్ అధ్యక్షుడు లాయ్ చింగ్ తె అమెరికాకు చెందిన హవాయి, గువామ్‌లో పర్యటించారు. ఈ చర్యలు బీజింగ్‌కు తీవ్ర ఆగ్రహం కలిగించాయి. ఈ నేపథ్యంలో తైవాన్ చుట్టుపక్కల భారీగా సైనిక మోహరింపులు మొదలు పెట్టింది. దీనిపై తైవాన్ సీనియర్ అధికారి ఒకరు ఆంగ్ల వార్తా సంస్థతో మాట్లాడుతూ అమెరికాలో కొత్తగా బాధ్యతలు స్వీకరించనున్న కార్యవర్గానికి ఓ రాజకీయ సందేశం పంపడం కోసం బీజింగ్ ఇలా చేస్తోందని అభిప్రాయపడ్డారు.దాదాపు 70 రోజుల పాటు చైనా సైన్యం ప్లానింగ్ చేసి ఆమేరకు తాజాగా మోహరింపులు చేపట్టిందని తైవాన్ మిలిటరీ అంచనా వేసింది. ఇప్పటికే తైవాన్ అధ్యక్షుడు లాయ్ ప్రభుత్వం తమ దేశంపై బీజింగ్ సార్వభౌమ హక్కులను కొట్టిపారేసింది. వ

## ఎడిటోరియల్

# భూ పందేరం

అభివృద్ధి పేరుతో కార్పొరేట్లకు పెద్ద ఎత్తున భూ పందేరం చేయడానికి తెలుగుదేశం నేతృత్వంలోని కూటమి ప్రభుత్వం సిద్ధమౌతోంది. తాజాగా విడుదల చేసిన టూరిజం పాలసీ ఇందుకొక నిదర్శనం. పర్యాటక, ఆతిథ్య రంగంలో పెట్టుబడులు పెట్టేవారికి రాష్ట్ర వ్యాప్తంగా భారీ రాయితీలతో పాటు, భూములు కేటాయించడానికి రాష్ట్ర ప్రభుత్వం కృతనిశ్చయంతో ఉందని విధాన పత్రం పేర్కొంది. అంతేకాదు, ఎటువంటి వివాదాలు లేని (ఎన్‌కంబరెన్స్ ఫ్రీ) భూ బ్యాంకులను టూరిస్టు ప్రాజెక్టుల కోసం గుర్తించి, ప్రత్యేక కేటాయింపులు చేయడానికి సిద్ధంగా ఉన్నట్లు ప్రకటించింది. 200 నుండి 500 కోట్ల రూపాయలు, అంతకుపైన పెట్టుబడులతో వచ్చే మెగా, అల్ట్రా మెగా ప్రాజెక్టులకు 'టైలర్ మేడ్'గా ఈ రాయితీలు అందించనుంది. ఇక్కడ ముఖ్యమైన విషయమేమిటంటే, వివిధ రకాల పారిశ్రామిక అవసరాల పేరిట ఇప్పటికే రాష్ట్ర వ్యాప్తంగా లక్షలాది ఎకరాల భూమిని సేకరించి ఉన్నారు. సమైక్య రాష్ట్ర విభజన జరిగిన తరువాత ఏర్పడిన రెండు ప్రభుత్వాల్లోనూ ఈ సేకరణ ప్రక్రియ సాగింది. నయానో, భయానో ప్రజల నుంచి భూములను లాగేసుకుని పరిశ్రమల పేరుతో అస్మదీయ సంస్థలకు పందేరం చేశారు. ఇప్పటికీ ఆ భూముల్లో ఒక్క పరిశ్రమ కూడా ఏర్పాటు కాలేదు. నిరుద్యోగులకు ఉద్యోగాలూ రాలేదు. ఆ భూముల్లో కొంత భాగం రియల్ ఎస్టేట్‌కు వాడుకున్నారు. ఇప్పుడు పర్యాటక రంగం కోసం కాబట్టి ఎంపిక చేసిన ప్రత్యేక ప్రదేశాల్లోనే భూ సేకరణ చేయాల్సి ఉంటుంది. దీనికి సంబంధించిన విధివిధానాలను నామమాత్రంగా కూడా ప్రకటించక పోవడం గమనార్హం.

విభజన తరువాత రాష్ట్రంలో మొట్టమొదట ఏర్పడిన తెలుగుదేశం ప్రభుత్వం పారిశ్రామికాభివృద్ధి పేరుతో 2015 అక్టోబర్ నాటికి రాష్ట్ర వ్యాప్తంగా 7.82 లక్షల ఎకరాలను సేకరించింది. వీటిలో అప్పటికప్పుడు కేటాయించేందుకు వీలుగా 2.73 లక్షల ఎకరాలు ఉన్నాయని కూడా తెలిపింది. ఇలా తక్షణ కేటాయింపు కోసం కొన్ని చట్టాల్లో సవరణలు కూడా తీసుకొచ్చింది. ఇవిగాక, మైక్రో, స్మాల్ అండ్ మీడియం ఎంటర్ ప్రైజెస్ (ఎంఎస్ఎంఇ) పార్కుల పేరిట ప్రతి నియోజకవర్గానికి కనీసం 7,500 ఎకరాలు సేకరించడాన్ని అప్పట్లో లక్ష్యంగా పెట్టుకున్నారు. దీనిని చాలా వరకు పూర్తి చేశారు కూడా! రాష్ట్ర వ్యాప్తంగా పెద్ద ఎత్తున సాగిన ఈ భూ లావాదేవీలు, కేటాయింపుల వ్యవహారంలో భారీ కుంభకోణం చోటుచేసుకున్నట్లు ఆరోపణలు వచ్చాయి. 2019 ఎన్నికల్లో గెలిచిన తరువాత ముఖ్యమంత్రిగా ప్రమాణ స్వీకారం కూడా చేయకముందే ఈ వ్యవహారంపై పూర్తి స్థాయి వివరాలను ఇవ్వాలని ఆదేశించిన జగన్మోహన్‌రెడ్డి ఆ తరువాత ఆ విషయాన్ని పట్టించుకోలేదు. మరోవైపు వైసిపి ప్రభుత్వ హయాంలోనూ భూ దందా యథేచ్ఛగా కొనసాగింది. తాజా ఎన్నికల్లో గెలుపొందిన తరువాత ముఖ్యమంత్రి హోదాలో చంద్రబాబు నాయుడు గనులు, అటవీశాఖపై విడుదల చేసిన శ్వేతపత్రంలో వైసిపి ప్రభుత్వంలో లక్షల ఎకరాల్లో భూ అక్రమాలు జరిగాయని పేర్కొన్నారు. ఆ భూములను వెనక్కి తీసుకుని పేదలకు పంచాలని, మొత్తం వ్యవహారంపై న్యాయ విచారణ జరిపించాలన్న డిమాండ్‌ను మాత్రం ఆయన ఇప్పటివరకు పట్టించుకోలేదు.రెండు ప్రభుత్వాలు రకరకాల పేర్లతో లక్షల ఎకరాల భూములను రైతుల నుండి లాక్కొని కార్పొరేట్లకు, ఆశ్రిత పెట్టుబడిదారులకు పందేరం చేస్తున్నాయి. అయితే ఎక్కడా 2013 భూసేకరణ చట్టం ప్రకారం గ్రామ సభలు నిర్వహించడం, రైతుల ఆమోదం తీసుకోవడం, న్యాయమైన పరిహారం ఇవ్వడం వంటివి జరిగిన దాఖలాలు లేవు. తాతలు, తండ్రుల కాలం నుండి సాగు చేస్తున్న ప్రభుత్వ, ఫారెస్టు, బంజరు భూములకు హక్కు పత్రాలు లేవనే సాకుతో పరిహారం నిరాకరిస్తున్నారు. పట్టా భూములకు నామమాత్రపు పరిహారం చెల్లించి చేతులు దులిపేసుకుంటున్నారు. గిరిజనుల భూములు సేకరిస్తే భూమికి భూమి ఇవ్వాలని, పునరావాసం కల్పించాలని చట్టం ఉన్నా దానిని బేఖాతరు చేస్తున్నారు. అదే సమయంలో నివాస స్థలాల కోసం నిరుపేదలు ఏళ్ల తరబడి అధికారుల చుట్టూ తిరుగుతున్నా జానెడు స్థలం కూడా ఇవ్వడం లేదు. సామాన్యులను విస్మరించి, కార్పొరేట్ ప్రయోజనాలకే పట్టం కట్టే ఈ తరహా విధానాలను ప్రభుత్వం ఇప్పటికైనా విడనాడాలి. లేని పక్షంలో ప్రజాగ్రహానికి గురికాక తప్పదు.

# సహకార రంగంలో పాడి పరిశ్రమను కాపాడుకుందాం



విశాఖ డెయిరీ (శ్రీ విజయ విశాఖ మిల్క్ ప్రొడ్యూసర్స్ కంపెనీ లిమిటెడ్) పరిధిలో రైతుల నుంచి పాల సేకరణ ధర లీటరుకు రూ.3 తగ్గించారు. నవంబరు నెల మొదటి పేమెంటు నుండి ధర తగ్గింపు అమల్లోకి వచ్చింది. తగ్గిన ధరలతో వచ్చిన బిల్లు చూసి రైతులు ఆందోళన చెందారు. ఇప్పటికే పాల ధర గిట్టుబాటు కావడం లేదు. గ్రామాల్లో గతంలో మాదిరిగా పచ్చిక బయళ్లు లేవు. గడ్డి, దాణా, పశువైద్యం, కృత్రిమ గర్భధారణ%ా%అన్నింటికీ ధరలు పెరిగాయి. ఖర్చుల పెరుగుదల నిష్పత్తిలో పాల సేకరణ ధర పెంచాలని పాల రైతులు అడుగుతున్నా విశాఖ డెయిరీ యాజమాన్యం పట్టించుకోవడం లేదు. ఇప్పటివరకూ ఇస్తున్న ధరనూ తగ్గించడంతో పాల రైతాంగం భగ్గుమన్నది. నిరసనలతో వివిధ ప్రాంతాల్లో తమ అసంతృప్తిని వ్యక్తం చేస్తున్నది.విశాఖ డెయిరీకి ఏడు జిల్లాల నుంచి సుమారు 3.85 లక్షల మంది రైతులు రోజూ 9 లక్షల లీటర్ల పాలు పోస్తున్నారు.

తగ్గించిన ధర వల్ల రైతులు రోజుకు సుమారు రూ.20 లక్షలు నష్టపోతున్నారు. ఇంతగా ధర కోసిన సందర్భం ఇంతకు ముందు ఎప్పుడూ లేదు. 1973లో కార్పొరేషన్‌గా ఏర్పడి, 1981లో మూడంచెల సహకార వ్యవస్థలోకి వచ్చింది. 1983లో జిల్లా సహకార సంఘంగా ఏర్పడి అంచెలంచెలుగా అభివృద్ధి చెందింది. ఏడు జిల్లాలకు విస్తరించింది. పాల రైతుల స్వేదం, కష్టంతో అభివృద్ధి చెందిన విశాఖ డెయిరీకి వేల కోట్ల ఆస్తులు సమకూరాయి. మార్కెట్లో మంచి బ్రాండ్ ఇమేజ్ వచ్చింది. అయినప్పటికీ ఈ అభివృద్ధిలో వచ్చిన ఫలాలేవీ రైతుకు దక్కకుండా దారి మళ్లుతుండటం పెద్ద విషాదం. 3.5 వెన్న శాతం ఉన్న లీటరు ఆవు పాలకు రైతుకు రూ.34 చెల్లిస్తున్నారు. అవే పాలు మార్కెట్‌లో వినియోగదారులకు వెన్న శాతం తగ్గించి రూ.54కు అమ్ముతున్నారు. 5.5 వెన్న శాతం ఉన్న లీటరు గేదె పాలకు రూ.38 చెల్లిస్తూ అవే పాలను మార్కెట్లో రూ.64కి విక్రయిస్తున్నారు. అంటే రైతుకు చెల్లిస్తున్న సేకరణ ధరకూ వినియోగదారుడికి అమ్ముతున్న ధరకూ వ్యత్యాసం లీటరుకు రూ.20 నుంచి రూ.24 వరకూ ఉంది. నిర్వహణ ఖర్చులు లీటరుకు రూ.8 నుంచి రూ.10 తీసివేసినా ఇంకా లీటరుకు రూ.12 నుంచి రూ.14 మిగులు ఉంటుంది. మిగులు ఉన్న దానిలో రూ.10 రైతుకు ఇవ్వాలని పాల రైతులు, రైతు సంఘాలు చేస్తున్న డిమాండ్‌లో న్యాయం ఉంది. పైగా డెయిరీకి ఉప ఉత్పత్తుల అమ్మకాల వల్ల అదనపు ఆదాయం లభిస్తున్నది. అయినప్పటికీ రైతులకిస్తున్న పాల సేకరణ ధరలు తగ్గించడంలో ఏమాత్రం ఔచిత్యం లేదు. కో ఆపరేటివ్ చట్టం 1964 ద్వారా విశాఖ డెయిరీ ఏర్పడి క్రమంగా అభివృద్ధి చెందింది. గ్రామ గ్రామాన స్థానిక సంఘాలు ఏర్పడి, సహకార స్ఫూర్తితో రైతుల సమిష్టి భాగస్వామ్యంతో 6,720 గ్రామాలకు విస్తరించింది. లాభాలతో నడుస్తున్న ఈ డెయిరీపై 1990 తరువాత దేశంలో అమల్లోకి వచ్చిన నూతన ఆర్థిక విధానాల ప్రభావం పడింది. నూతన ఆర్థిక విధానాలను బలపరిచే లోక్‌సత్తా జయప్రకాశ్ నారాయణ వంటి కార్పొరేట్ అనుకూల మేధావుల వాదనలు తోడైనాయి. 1964 కో ఆపరేటివ్ యాక్టు ప్రకారం డెయిరీల స్వేచ్ఛా వ్యాపారం ముందుకు సాగలేదనే వాదనలు అంది పుచ్చుకొని, నాటి ప్రభుత్వం కల్పించిన అవకాశాలతో 1995 మాక్స్ చట్టంలోకి మారిపోయారు. ప్రభుత్వ పర్యవేక్షణ నుంచి లభించిన స్వేచ్ఛను ఉపయోగించుకున్న డెయిరీ పాలకవర్గం వ్యాపారంతో లాభాలు పెంచడం, రైతులకు అదనపు ప్రయోజనాలు సమకూర్చడం వంటి పనులు ముందు చెప్పినట్లుగా చేయలేదు. మ్యాక్స్ చట్టంలోకి మారడం రైతుల ప్రయోజనాల కోసమే అన్నది నిజం కాదని తేలింది. చట్టం ద్వారా లభించిన స్వేచ్ఛను ఉపయోగించుకొని డెయిరీపై చైర్మన్ కుటుంబ పెత్తనం, అజమాయిషీ పెరిగింది. అక్కడితో ఆగకుండా డెయిరీ ఆస్తులు, వనరులపై పట్టు సాధించడం కోసం మ్యాక్స్ చట్టం నుండి కంపెనీ చట్టం 1956 లోకి విశాఖ డెయిరీని మార్పు చేశారు. దీనివల్ల డెయిరీలో సహకార స్ఫూర్తి లేకుండా పోయింది. సొసైటీలకు ఎన్నికలు ఉండవు. కంపెనీ యాక్టు ప్రకారం రొటేషన్ పద్ధతిలో ఎన్నికలు ఉంటాయి. మూడో వంతు సభ్యులకు వంతుల వారీగా జరిగే ఎన్నికల్లో చైర్మన్ హవా కొనసాగుతుంది.

సాధారణ రైతులు ఎన్నికలను ప్రభావితం చేయలేని పరిస్థితి ఉంటుంది. విశాఖ డెయిరీ కంపెనీ చట్టంలోకి మారినప్పటి నుండి చైర్మన్ కుటుంబం పెత్తనం పెరిగింది. డెయిరీ ఆస్తులను, వనరులను పక్కదారి పట్టించడంతో వచ్చిన నష్టాలు రైతులు, కార్మికులపైకి నెడుతున్నారు. ఈ కాలంలో జరిగిన పరిణామాలను గమనిస్తే రైతాంగానికి వచ్చిన ప్రయోజనాలు శూన్యం. అంతవరకూ పొందిన కొన్ని రాయితీలు, సౌకర్యాలు తగ్గిపోయాయి. ఎప్పుడూ లేని విధంగా పాల సేకరణ ధరలూ తగ్గించారు. అలా అని వినియోగదారులకు ధరలు తగ్గించారా అంటే అదీ లేదు. ఏటా పాలు, నెయ్యి, ఉప ఉత్పత్తుల ధరలు పెంచుతున్నారు. పాలకవర్గం, వారి అనుయాయులు చెప్పిన కో ఆపరేటివ్ చట్టం నుంచి కంపెనీ చట్టంలోకి మార్చడం రైతుల, వినియోగదారుల ప్రయోజనం కోసం కాదని తేలిపోయింది. ఈ మార్పు వల్ల చైర్మన్, తన కుటుంబం, వారి అనుయాయులకు డెయిరీ ఆస్తులు, వనరులు కబ్జా చేయడానికి వెసులుబాటు వచ్చింది. ప్రభుత్వ అజమాయిషీ లేకపోవడం వల్ల వచ్చిన స్వేచ్ఛతో అవినీతి, అక్రమాలను విచ్చలవిడిగా చేశారు. సంవత్సరాల తరబడి ఆడిట్ లేకుండా, రైతులకు, ప్రభుత్వానికి జవాబుదారీ లేకుండా డెయిరీని సొంత కుటుంబ ఆస్తిలా నడుపుతున్నారు. ఈ పరిణామాలు రైతుల్లో ఆగ్రహావేశాలు కల్పించాయి. అక్టోబరు 29న వందలాది మంది రైతులు ఐదు జిల్లాల నుంచి విశాఖ డెయిరీ కేంద్ర కార్యాలయానికి వచ్చి యాజమాన్యాన్ని నిలదీశారు.

తగ్గించిన పాల ధర పునరుద్ధరించాలని, సేకరణ ధరకు, అమ్మకం ధరకు ఉన్న వ్యత్యాసంలో రూ.10 రైతుకు కలపాలని, ప్రతి నాలుగు నెలలకు ఒకసారి బోనస్ ఇవ్వాలని, డెయిరీలో జరుగుతున్న అవినీతిపై విచారణ జరిపి, దోషులను శిక్షించాలని, డెయిరీ ఆస్తులను కాపాడాలని, విశాఖ డెయిరీని తిరిగి 1964 సహకార చట్టం పరిధిలోకి తేవాలని, పాల రైతులకు పక్క రాష్ట్రాలు ఇస్తున్నట్లుగా లీటరు పాలకు రూ.5 ప్రోత్సాహాన్ని ప్రభుత్వం ఇవ్వాలని ఆందోళన చేశారు.

ఇప్పటికైనా ప్రభుత్వం స్పందించాలని రైతాంగం కోరుకుంటోంది. చిన్న, పేద రైతుల ఆదాయానికి ప్రధాన వనరుగా ఉన్న పాడి పరిశ్రమను కో ఆపరేటివ్ రంగంలో అభివృద్ధి పరచడంలో రాష్ట్ర ప్రభుత్వం అలసత్వం చూపిస్తోంది. రాష్ట్రంలో పలు కో ఆపరేటివ్ డెయిరీలు మాక్స్, కంపెనీ చట్టాలకు మారిపోయినా రాష్ట్ర ప్రభుత్వాలు పట్టించుకోలేదు.

చివరికి కేంద్ర ప్రభుత్వం ఫెడరల్ స్ఫూర్తికి భిన్నంగా సహకార సంఘాలను తన ఆధిపత్యంలోకి తెచ్చుకునేందుకు బహుళ రాష్ట్ర సహకార సంఘం చట్టం చేసి ప్రత్యేక సహకార మంత్రిత్వ శాఖను ఏర్పాటు చేసినా స్పందించలేదు. గత బడ్జెట్‌లో కేంద్ర ప్రభుత్వం విదేశీ పాల ఉత్పత్తులకు అనుమతి ఇచ్చి, దేశీయ పాల పరిశ్రమకు నష్టం చేకూర్చింది. దేశీయ పాల ఉత్పత్తులపైన 5 శాతం, పాల సేకరణ, శీతలీకరణ, పాల ఉత్పత్తులను తయారు చేసే పరికరాలపైన 18 శాతం జిఎస్‌టి పెంచి, దేశీయ పాల పరిశ్రమపై మోడీ ప్రభుత్వం భారాలు మోపినా రాష్ట్ర ప్రభుత్వాలు కిమ్మనలేదు. కనుక రైతాంగం సహకార రంగంలో పాడి పరిశ్రమను కాపాడుకోవాలి. కార్పొరేట్, కమ్యూనల్ విధానాలను ప్రతిఘటించే పోరాటాలను బలపరుచుకోవాలి.

# ఎందరు పిల్లలను కనాలో కూడా వారే నిర్ణయిస్తారా!

జనాభా తగ్గకుండా ఉండాలంటే ప్రతి మహిళ కనీసం ముగ్గురు పిల్లలను కనాలని ఆర్‌ఎస్‌ఎస్ అధిపతి మోహన్ భగవత్ నాగపూర్‌లో జరిగిన ఒక సభలో చేసిన వ్యాఖ్య పెద్ద దుమారమే రేపింది. అదానీ లంచాలపై మోడీ నోరు విప్పాలంటూ పార్లమెంటును స్థంభింప చేయటం, ధరల పెరుగుదల, రూపాయి విలువ పతనం, దిగజారిన జిడిపి వంటి అనేక సమస్యలు చుట్టుముడుతుండగా వాటి మీద నోరెత్తకుండా ఒక సమావేశంలో ఎక్కువ మంది పిల్లల్ని కనాలన్న పిలుపు ఇవ్వటం ఏమిటన్న ప్రశ్న సహజంగానే తలెత్తుతుంది. కాళిదాసు కవిత్వానికి తమ పైత్యం జోడించినట్లు జనాభా తగ్గుదల, వృద్ధుల పెరుగుదల గురించి ఆంధ్రప్రదేశ్, తమిళనాడు ముఖ్యమంత్రులు చేసిన వ్యాఖ్యల పూర్వ రంగంలోనే ఇలా మాట్లాడినట్లు ఒక వర్గపు మీడియా భాష్యం చెప్పింది. అసలు విషయం ఏమంటే ఇద్దరు సిఎంలు చెప్పింది మొత్తంగా వృద్ధులు పెరుగుతున్నారని, దాన్ని అవకాశంగా తీసుకొని మోహన్ భగవత్ హిందువులు తగ్గిపోతున్నారని, పెంచాలనే నేపథ్యంలో మాట్లాడారు. జనాభా శాస్త్రం ప్రకారం సంతానోత్పత్తి రేటు 2.1 కంటే తగ్గితే ఎవరూ నాశనం చేయకుండానే సమాజం అంతరించి పోతుందని భగవత్ చెప్పారు.0.1 సంతానం ఉండదు గనుక ముగ్గురు ఉండాలన్నారు. సంతానోత్పత్తి రేటు అంటే ఒక మహిళ జీవిత కాలంలో ఎంత మంది పిల్లలకు జన్మనిచ్చిందో తెలిపే సగటు. ఇది దేశాలను బట్టి, దేశంలోనే ప్రాంతాలు, విశ్వాసాలు, ఇతర అనేక అంశాలను బట్టి మారుతూ ఉంటుంది. అన్నింటినీ కలిపితే ప్రపంచ సగటు వస్తుంది. జనాభా పెరుగుదల లేదా తగ్గుదల గురించి ఎవరైనా తమ వైఖరిని చెప్పవచ్చు. కానీ దానికి మతాన్ని ముడిపెట్టటమే అసలు సమస్య. ఆర్‌ఎస్‌ఎస్ అధిపతి 2022 అక్టోబరులో జనాభా అదుపునకు సమగ్ర విధానం ఉండాలని, మత ప్రాతిపదికన అసమతూకం పెరిగిపోతోందని ఆందోళన వ్యక్తం చేశారు.

హిందూ మతం బతికి బట్టకట్టాలంటే హిందువులు పది మంది పిల్లలను కనాలని ఆర్‌ఎస్‌ఎస్ గుంపుకు చెందిన విశ్వహిందూ పరిషత్ నేతలు పిలుపు ఇచ్చారు (ఇండియన్ ఎక్స్‌ప్రెస్ 2015 జనవరి 19 లక్నో). ఆ సంస్థ ఏర్పాటు చేసిన ఒక సభలో దాని అధ్యక్షుడు ప్రవీణ్ తొగాడియా మాట్లాడుతూ హిందూ మతం పెరగాలంటే ఎనిమిది నుంచి పది మంది పిల్లలను కనాలని చెప్పారు. బిజెపి ఎంపీ సాక్షి మహరాజ్ నలుగురిని కనాలన్నారు. టైమ్స్ ఆఫ్ ఇండియా 2006 ఏప్రిల్ 20వ తేదీన "కాషాయ జనాభా శాస్త్రం" పేరుతో ప్రచురించిన విశ్లేషణ వివరాల ప్రకారం అదే సంస్థ అధ్యక్షుడు అశోక్ సింఘాల్ 2004లో మాట్లాడుతూ హిందువులు ఎక్కువ మంది పిల్లల్ని కనకపోవటం ఆత్మహత్యా సదృశ్యమన్నారు. కుటుంబ నియంత్రణ పాటించ కూడదన్నారు. కుటుంబ నియంత్రణ అన్నది హిందువులకు ఇంకేమాత్రం వ్యక్తిగత సమస్య కాదని, ఒక బిడ్డ చాలని వారు అనుకుంటే ముస్లింలు దేశాన్ని స్వాధీనం చేసుకుంటారని విశ్వహిందూ పరిషత్ నేత చంపత్ రారు 2015లో ఒక పత్రికా గోష్టిలో చెప్పారు. చిత్రం ఏమిటంటే ఇదే విహెచ్‌పి కొత్త పల్లవి అందుకుంది. ఇప్పటి వరకు ఏకరూప పౌరస్మృతిని అమలు జరపాలన్న వారు జనాభా నియంత్రణ అందరికీ ఒకే విధంగా ఉండాలని, ఇద్దరు పిల్లలకు మించి ఏ మతం వారూ కనకూడదని చెబుతోంది. "ఆర్గనైజర్‌లో రాసిన తరువాత ఉమ్మడి జనాభా విధానం, ఏకరూప పౌరస్మృతి ప్రకారం అందరికీ ఇద్దరు పిల్లల నియమం ఉండాలని కోరుతున్న విహెచ్‌పి" అనే శీర్షికతో 2024 జులై 11న "ది ప్రింట్" ఆన్‌లైన్ పత్రిక ఒక వార్తను ప్రచురించింది. జనాభా అసమ తూకాన్ని నిరోధించాలని, ముస్లిం జనాభా పెరుగుదల గణనీయంగా ఉండటమే దీనికి కారణమని ఆర్గనైజర్ (ఆర్‌ఎస్‌ఎస్ పత్రిక) సంపాదకీయం లంకె పెట్టిందని దానిలో వ్యాఖ్యానించారు. విహెచ్‌పి సంయుక్త ప్రధాన కార్యదర్శి సురేంద్ర జైన్ ఆ పత్రిక ప్రతినిధితో మాట్లాడుతూ ఏకరూప పౌరస్మృతిలో ఇద్దరు పిల్లల నిబంధన కూడా చేర్చాలన్నారు.

హిందూ జాతి అంతరిస్తున్నదని, మతానికి ముప్పు వచ్చిందని, త్వరలో ముస్లిం జనాభా మెజారిటీగా మారుతుందని హిందూ మహాసభ నుంచి ఆర్‌ఎస్‌ఎస్ నాయకులంతా పదే పదే చేస్తున్న గోబెల్స్ ప్రచారం తెలిసిందే. అయితే మోహన్ భగవత్ కనీసం ముగ్గుర్ని కనాలంటూ సంఖ్యను తగ్గించారు. గతంలో మాదిరి డజన్ల కొద్దీ సంతానాన్ని కని హిందూ మతాన్ని పెంచాలంటే మొదటికే మోసం వస్తుందని, ఉన్న ఆదరణ కోల్పోతామన్న భయంతోనే ఇలా మాట్లాడుతున్నారన్నది స్పష్టం. జనాభా నియంత్రణ విధానంలో కుటుంబ నియంత్రణ ఆపరేషన్లు, ఇతర పద్ధతులను మన ప్రభుత్వాలు ప్రోత్సహించాయి తప్ప ఒక్క హిందువులు మాత్రమే పాటించాలని, ముస్లింలు, ఇతర మతాలవారికి మినహాయింపులు ఇచ్చినట్లు చెప్పలేదు. అది కూడా స్వచ్ఛందం తప్ప ఎలాంటి నిర్బంధం చేయలేదు. మరి కాషాయ దళాలు దాన్ని ఎందుకు వక్రీకరిస్తున్నట్లు? అన్ని మతాల వారికి ఇద్దరిని మించి కనగూడదని నిబంధనలు పెట్టాలని ఎందుకు కోరుతున్నట్లు? జనాభా సమ తూకం అంటే వీరి దృష్టిలో ఏమిటి? ఏ మతం వారు ఎందరుంటే సమ తూకం ఉంటుంది? అంటే వీరు చెప్పినట్లే జనం మతాన్ని పాటించాలి, ఎందరు పిల్లల్ని కనమంటే ఆ సంఖ్యలోనే కనాలి. ఇలాంటి వారిని సహిస్తే రానున్న రోజుల్లో ఏ కులం వారు ఎంత మంది ఉండాలో కూడా వీరే నిర్దేశిస్తారన్నమాట!

ఇంతకీ ముగ్గురు పిల్లలను కనాలని కేవలం హిందువులకే చెబుతున్నారా లేక జనాభా మొత్తానికా అన్నది మోహన్ భగవత్ చెప్పలేదు. ముస్లింలు, నాలుగు వివాహాలు చేసుకొని ఎక్కువ మందిని కని హిందూ జనాభాను మించిపోవాలని చూస్తున్నారన్న ప్రచారం వాట్సాప్, ఇతర సామాజిక మాధ్యమాలలో చేస్తున్నది హిందూత్వ శక్తులే అని వేరే చెప్పనవసరం లేదు. ఇది నిజమా ? ఈ గుంపు మాటలు వాస్తవమైతే భారత్ ఎప్పుడో ముస్లిం మతస్తులతో నిండిపోయి ఉండాల్సింది. భారత ఉపఖండంలోకి ముస్లింలు, ఇస్లాం మత రాక క్రీస్తుశకం 7వ శతాబ్దంలోనే ప్రారంభమైంది. పన్నెండు వందల నుంచి 1,700 శతాబ్దం వరకు ఐదు వందల సంవత్సరాల పాటు ముస్లిం రాజుల పాలన సాగింది. తరువాత రెండు వందల సంవత్సరాలు క్రైస్తవులైన ఆంగ్లేయుల పాలన ఉంది. అయినప్పటికీ భారత్‌లో ఇప్పటికీ 80 శాతం మంది హిందువులే ఉన్నారు. బలవంతపు మత మార్పిడులు చేశారని, ఎక్కువ మంది పిల్లలను కన్నారని చెప్పిన తరువాత పరిస్థితి ఇది. ఆ ప్రచారం ఇప్పటికీ కొనసాగుతున్నందున హిందూ మతాన్ని నిలబెట్టేందుకే ముగ్గురు పిల్లలను కనాలన్నది మోహన్ భగవత్ మాటలకు అర్థం. ఎందుకంటే ఇదే భగవత్ 2022 అక్టోబరులో అందరికీ వర్తించే సమగ్ర జనాభా విధానం కావాలంటూనే మత ప్రాతిపదికన అసమతూకం ఉందని ఆందోళన వెలిబుచ్చారు. దేశంలో జనాభా పెరుగుదలను మత కోణంలో చూడటం అవాంఛనీయ వైఖరి.

ఇదే గనుక వాస్తవమైతే ముస్లిం ఛాందసులు అధికారంలో ఉన్న ఇరాన్‌లో సంతానోత్పత్తి రేటు ఏడాదికేడాది ఎందుకు తగ్గుతున్నదో ఎవరైనా చెప్పగలరా? విద్య, పట్టణీకరణ, ఆర్థిక, సామాజిక, ఆరోగ్య, శిశుమరణాలు తదితర పరిస్థితులను బట్టి తప్ప ప్రపంచంలో ఎక్కడా మత ప్రాతిపదికన పిల్లలను కనటం లేదు. తమ ఉన్మాద చర్యలకు ఉపయోగించుకోవటం తప్ప ఏ మతమూ పిల్లల బాగోగులకు బాధ్యత తీసుకోవటం లేదు. 2023లో దక్షిణ కొరియాలో సంతానోత్పత్తి 0.7 ఉండగా ఆఫ్రికాలోని నైగర్‌లో 6.1 ఉంది. ఆర్థికాభివృద్ధి, విద్య, పట్టణీకరణ తదితర అనేక అంశాలు దీన్ని ప్రభావితం చేస్తున్నాయి. పారిశ్రామిక విప్లవం ప్రారంభమైన 1,800 సంవత్సర ప్రారంభంలో ప్రపంచంలో 4.5 నుంచి 7.5 వరకు ఉంది, 1960 దశకంలో ఐదు ఉండగా 2023 నాటికి 2.3కు తగ్గింది. 2,100 నాటికి 1.8కి తగ్గుతుందని అంచనా. ఇతర అన్ని దేశాలలో మాదిరే మనదేశంలో కూడా అన్ని చోట్లా ఒకే విధంగా లేదు. కొన్ని వివరాలు చూద్దాం. 2019-21లో జరిగిన ఐదవ జాతీయ కుటుంబ ఆరోగ్య సర్వే ప్రకారం జాతీయ స్థాయిలో సంతానోత్పత్తి రేటు 2.1 ఉంటే దక్షిణాది రాష్ట్రాలలో 1.64, ఉత్తరాదిన 2.0, పశ్చిమాన 1.81, తూర్పున 2.0, మధ్య ప్రాంతంలో 2.1 ఈశాన్య ప్రాంతంలో 2.15 ఉంది. రాష్ట్రాలన్నింటా ఒకే విధంగా లేదు. బీహార్‌లో 3.02 పక్కనే ఉన్న ఉత్తర ప్రదేశ్‌లో 2.38, దాన్నుంచి ఏర్పాటు చేసిన ఉత్తరాఖండ్‌లో 1.87, పశ్చిమ బెంగాల్‌లో 1.56 పక్కనే ఉన్న ఒడిషాలో 2.14 చొప్పున ఉంది. ఒకే రాష్ట్రంలో చూస్తే గుజరాత్ గ్రామీణంలో 2.15, పట్టణాల్లో 1.63, మధ్యప్రదేశ్‌లో 2.23-1.62, తెలంగాణలో 1.95-1.63, ఆంధ్రప్రదేశ్‌లో 1.74-1.62 ఉంది.

ఎందరు పిల్లల్ని కనాలనే అంశంలో కాషాయ దళాలు మాట ఎందుకు మారుస్తున్నట్లు? సమగ్ర జనాభా విధానం ఉండాలని చెబుతున్నవారు జనాభా గురించి ఒక సమగ్ర దృష్టితో కాకుండా విద్వేష, పాక్షిక దృష్టితో ఎందుకు చూస్తున్నట్లు ? ఒక అబద్ధాన్ని వందసార్లు చెబితే అదే నిజం అవుతుందన్న గోబెల్స్ సిద్ధాంతం కొంతకాలం నడిచింది. ఇప్పుడు అదే అబద్ధాలు చెబితే కుదరదు. దేశంలో వారు ప్రచారం చేసినట్లుగా ముస్లింల జనాభా పెరగలేదు, హిందువులు అంతరించలేదు. కుటుంబ నియంత్రణ పద్ధతులను ప్రవేశ పెట్టిన వెంటనే దేశంలోని అన్ని సామాజిక తరగతులు ఒకే విధంగా స్పందించలేదు. 2015-16 జాతీయ కుటుంబ సర్వే వివరాల ప్రకారం ఎక్కువ విద్యావంతులున్న జైన్ సామాజిక తరగతిలో సంతానోత్పత్తి రేటు 1.2 శాతమే. మొత్తంగా చూసినపుడు అత్యంత పేదల్లో 3.2 ఉండగా ధనికుల్లో 1.5 మాత్రమే ఉంది. ముస్లిం సామాజిక తరగతిలో సంతానోత్పత్తి రేటు ఎక్కువగా ఉండటానికి వారు ఆలస్యంగా మేలుకోవటమే. దానికి కుట్ర సిద్ధాంతాలతో విద్వేష ప్రచారం చేయటం తగని పని. తాజా సమాచారాన్ని చూసినపుడు సంతానోత్పత్తి రేటు తగ్గుదల హిందువులతో పోల్చితే ముస్లింలలో వేగంగా ఉంది.1992 నుంచి 2021 మధ్య కాలంలో ముస్లింలలో 4.41 నుంచి 2.36కు (2.05 మంది) తగ్గగా హిందువుల్లో 3.3 నుంచి 1.94కు (1.36 మంది) పడిపోయింది. హిందువుల్లోని దళితుల్లో 2.08, గిరిజనుల్లో 2.09, ఓబిసిల్లో 2.02 ఉంది. ఈ మూడు కాని తరగతుల్లో 1.78 ఉంది. సంతానోత్పత్తి రేటు ఎక్కువగా ఉన్న వారిలో విద్య, ఆర్థిక పరిస్థితులు మెరుగుపడే కొద్దీ సంతానోత్పత్తి రేటు తగ్గుతున్నట్లు ప్రతి సర్వే వెల్లడిస్తున్నది. అందువలన ముస్లింలను బూచిగా చూపటం మెజారిటీ ఓట్ల రాజకీయం తప్ప మరొకటి కాదు. కొస మెరుపు ఏమిటంటే ముస్లింల కంటే ఎక్కువగా రాష్ట్ర సగటు సంతానోత్పత్తి రేటు ఉత్తర ప్రదేశ్‌లో 2.47, బీహార్‌లో 3.19 ఉంది. దీని వెనుక ఏదైనా కుట్ర ఉందని ఎవరైనా చెప్పగలరా? ఆ రాష్ట్రాలు దుర్భర దారిద్ర్యంలో ఉండటమే కారణం. మైనారిటీలూ అంతే.